అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
మంగళవారం 18 ఏప్రిల్ 2023





## నలుగురికి కారుణ్య నియామక ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ జెడ్పీ సమావేశ మందిరంలో జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి జిల్లాలోని సోమవారం నలుగురికి ఆఫీస్ సబార్డినేట్లుగా కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేశారు. పొలాస గణేష్ (మచ్చపూర్), భూక్యా క్రాంతి కుమార్ (చెన్నారావుపేట), మహమ్మద్ రహీల్ (వర్ధన్నపేట), బండారి గంగాదేవి (పోనాకల్)లు కారుణ్య నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ ఎం.సంపత్‌రావు, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.



# గుడిసెవాసులకు పట్టాలిచ్చే వరకు పోరాటం

## ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-నర్సంపేట

పేదలు వేసుకున్న గుడిసెలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చేదాక పోరాటాలు చేపడుతామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. సీపీఐ (ఎం) చెన్నారావుపేట నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాన రహదారిపై భారీ ప్రదర్శన చేపట్టారు. ఆర్డీవో కార్యాలయం ఎదుటధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ చెన్నారావుపేట మండలం లింగగిరిగ్రామంలో, సర్వే నెంబర్ 289/1లో నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ శివారు 601/1 ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలపై నివేశన పట్టాలి ఇవ్వాలన్నారు. చెన్నారావుపేట మండలం సూరిపల్లి గ్రామంలో పేదలు ప్రభుత్వభూమిలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పరిస్థితి ఉంది అనేక ఇబ్బందులకు గురవుతూ గుడిసెల్లో నివసిస్తున్నారన్నారు. వారికి కనీససౌకర్యాలు లేక నానావస్థలు పడుతున్నారని తెలిపారు. నర్సంపేట పట్టణంలో పేదలు రెండున్నరేళ్లుగా సర్వే నెంబరు 601/1 ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని ఇక్కడఅనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పి ఏళ్లుగడిచినా ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా ఇచ్చిందిలేదన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో వేలాది మంది పేదలు ఇంటి స్థలాలు లేక అద్దెఇండ్లలో ఉంటూ తీవ్ర ఇక్కట్ల పాలైతున్నారని అద్దె కూడా చెల్లించలేని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలో డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మిస్తామని శంకుస్థాపన చేసి ఎనిమిదేండ్లు గడిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేకమంది పేదలు ఇంటి స్థలాలు ఉన్నప్పటికీ వారికి ఇళు నిర్మించుకొనే స్థామతలేని స్థితి ఉందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో పేదలు పూరి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పరిస్థితి ఉందన్నారు, మొదటగా ఇంటి స్థలం ఉన్న వారికి రూ.ఐదు లక్షలు ఇస్తామని చెప్పి అసెంబ్లీలో రూ.మూడు లక్షలు మాత్రమే ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు.



ఇచ్చిన హామీపట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రూ.5లక్షలు కేటాయించాలన్నారు. నర్సంపేట పట్టణంలో పేదలు చాలా ఏళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వారికి కనీస సౌకర్యాలు అయినటువంటి పరిస్థితి ఉందని అనేకసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. ఇప్పటికైనాపేదలు వేసుకున్నటువంటి గుడిసెల స్థలంలో కనీస సౌకర్యాలు కల్పించి పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ కట్టివ్వాలన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భవిష్యత్తులో తీవ్రస్థాయిలో పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు నమిండ్లస్వామి, హన్మకొండ శ్రీధర్, చెన్నారావుపేట మండల నాయకులు మొగులోజు శారద, నర్సంపేట పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఎండి ఫరిదా, వజ్జంతివిజయ, బిట్ర స్వప్న, కలకోట అనిల్, జగన్నాథం కార్తీక్, తాళ్లపెల్లి ప్రవళిక, ఎస్ బాబు, ఇంద్ర, నాగమణి, విలియం కేరి, ఈ బాబు,కుక్కల సదయ్య, బషీకే అలివేలు, బర్ల అలివేలు, మాదారపు దేవేందర్, చీకటి కవిత, కట్కూరి స్వప్న, సుభద్ర, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట :** గుడిసెలు వేసుకున్న ప్రతి పేదవాడికి పట్టాలు ఇవ్వాలని పేదలు నిర్మించుకున్న స్థలాన్ని ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టే ప్రసక్తి లేదని సిపిఎం మండల కార్యదర్శి నమ్మిండ్ల స్వామి అన్నారు. మంగళవారం మండల






కేంద్రంలో లింగగిరిలో గుడిసెలు వేసుకున్న నిరుపేద కుటుంబాలతో నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. దళితులు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించారు. తొమ్మిదేళ్లుగా పేదలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గద్దె దింపాలన్నారు. పేదల కోసం కొట్లాడే ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ అని రాష్ట్రంలో ఇల్లు జాగలేని ప్రతి ఒక్క నిరుపేదకు ఇల్లు జాగ వచ్చేంతవరకు ప్రజా పోరాటం ఆగదని ఓటుకు నోటు కాకుండా ప్రజల కోసం పోరాడే పార్టీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ధరలు పెంచుతూ పేదోని వంచిస్తూ కార్పోరేట్లకు దేశాన్ని అమ్ముతున్న మోదిని తీవ్రంగా వ్యతిరేకించారు. వానకు తడిసి ఎండకు ఎండైనా సరే ఈ భూమిని సాధించేంతవరకు ఇక్కడి నుంచి అడుగు బయట పెట్ట కండి అని ధైర్యం చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఆశలు చూపుతూ కాలంవెళ్లదీస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఇకనైనా పేదల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు

## బీజేపీకి హటావో... దేశ్‌కి బచావో : చాడ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



బిజెపికి హటావో దేశ్‌కి బచావో అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు, ప్రధాని నరేంద్ర మోడీని గద్దెదించండి దేశాన్ని కాపాడండి నినాదంతో హనుమకొండ జిల్లాలోని కమలాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, మండలాల్లో ప్రజా పోరు యాత్ర కార్యక్రమం కొనసాగింది. ఈ యాత్రలో సీపీఐ జాతీయకార్యవర్గ సభ్యులు కామ్రేడ్‌చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాసరావులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. బహు శజాతి కంపెనీల కొమ్ముకాస్తూ పేదల పొట్టకొడుతున్నారన్నారు. అదేవిధంగా పెట్రోల్, డీజిల్, సిలిండర్, నిత్యావసర వస్తువుల ధరలను పలుమార్లు పెంచి పేదలను మరింత పేదలుగా మార్చేందుకు కృషి చేశాడని ఎదేవచేశారు. వామపక్ష పార్టీలు ప్రజలను చైతన్య పరిచేందుకే పోరాటం చేస్తున్నాయన్నారు. కొందరూ వామపక్ష పార్టీల గురించి చులకనగా మాట్లాడుతున్నారని మేము ఎవరితొత్తులం కామని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా కేసీఆర్ సైతం ఇచ్చిన హామీల నెరవేర్చటంలో వైఫల్యం చెందారన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, పేదలకు 125 గజాల స్థలం, పక్కా ఇల్లు, నిరుద్యోగ భృతి, హామీలన్నీ నెరవేర్చకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పోరాటం చేస్తామన్నారు. పేపర్ లీకేజీ వల్ల 30 లక్షల మంది నిరుద్యోగ యువత రోడ్డున పడ్డారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ కార్యదర్శి కర్రే బిక్షపతి, మర్రి వెంకటస్వామి, సీపీఐ మండల కార్యదర్శి రాములు, శ్రీనివాస్, నాయకులు మర్రి శ్రీనివాస్, కర్రి లక్ష్మణ్, రాజ్‌కుమార్, వెంకటరమణ, నిమ్మలమనోహర్, చంద్రమౌళి, తండ ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాల తొలగింపు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బల్దియా పరిధిలోని 44వ డివిజన్ తిమ్మాపూర్ బేస్తంచెరువు ప్రాంతంలో అనధికారంగా నిర్మించినఏసీ షెడ్, కాంపౌండ్‌వాల్‌ను, దూపకుంట సర్వే నంబర్ 1509 లో అనధికార లేఅవుట్ హద్దురాళ్లను జిల్లా ఎన్ఫోర్స్ మెంట్ టీం అధ్వర్యంలో నిర్మాణాలను సోమవారం తొలగించారు. అనధికారికంగా స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేస్తే కఠినచర్యలు తీసుకోని, క్రిమినల్ కేసు నమోదు చేయడంతో పాటు అట్టి నిర్మాణాలను తొలగించడం జరుగుతుందని సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ క్రాంతికుమార్, ఎస్సై రాజీ రెడ్డి, రెవిన్యూ, ఇరిగేషన్ ఏఈ, ఆర్ ఐ రాంబాబు, ఏఎస్ ఐ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యాజమాన్యం నిర్లక్ష్యంతో కార్మికురాలి మృతి

### కనీస ప్రమాణాలు పాటించని యాజమాన్యం-పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఓ కారంపోడి మిల్లులో సోమవారం దారుణం చోటుచేసు కుంది. మిల్లు యాజమాన్య నిర్లక్ష్యంకారణంగా ఓనిండు ప్రాణం బలైంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం నగరంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన కవిత (29) అనే మహిళ వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని జ్యోతి ఇండస్ట్రీస్‌కి చెందిన కారం పొడి మిల్లులో కూలిగా పనిచేస్తున్నది. రోజువారి మాదిరిగానే సోమవారం కారంపొడి మిల్లుకు వెళ్లి పని చేస్తుండగా భారీ పరికరం మీద పడడంతో అక్కడికక్కడే మతి చెందారు. పురుషులు పనిచేయవలసిన యంత్రాల వద్ద మహిళలతో చేయించడం వలన ఈ దుర్ఘటన చోటుచేసుకుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు తక్కువ కూలికే పనిచేస్తారని భావించిన యజమాన్యం పురుషులు చేయాల్సిన పనిని మహిళలతో చేయిస్తున్నారు. కాటన్ మిల్లు, కారంపొడి మిల్లులలో యజమాన్యాలు కనీస ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని ఇప్పటికైనా మార్కెట్ అధికారులు అన్ని మిల్లులో తనిఖీలు నిర్వహించాలని కార్మికుల కోరుతున్నారు. కాగా మృతురాలు కవితకు భర్త వెంకటేష్, పదేళ్లలోపు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంపై కొరడా

### అనుమతుల జాప్యంపై 9 మందికి రూ.2.52 లక్షల జరిమానా

నవతెలంగాణ-వరంగల్

టీఎస్ బీపాస్ ద్వారా భవన నిర్మాణ అనుమతుల లో జాప్యం వహించిన బల్దియాకు చెందిన 9 మంది అధికారులకు జరిమానా విధిస్తూ రాష్ట్ర పురపాలక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఏడాది జనవరి-మార్చి మధ్య కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలలో భవన నిర్మాణాల కోసం వచ్చిన దరఖాస్తులలో జాప్యాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణిస్తూ 90 మంది అధికారుల నుంచి ఒక్కొక్కరి నుంచి రూ.3 వేల అపరాధ రుసుము చొప్పున రూ.2.52 లక్షల అపరాధ రుసుము వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుమతిల్లో జాప్యం వహించిన బల్దియా పట్టణ ప్రణాళిక 9 మంది అధికారుల జీతభత్యాలు నుండి జరిమానా రికవరీ చేస్తున్నట్లు సిటీప్లానర్ వెంకన్న తెలిపారు.

## మట్టిపెడ్డలు కూలి జీపీ కార్మికుడు మృతి

నవతెలంగాణ-దుగ్గొండి



మండలంలోని దేశాయి పల్లి గ్రామంలో గ్రామపం చాయతీ కార్మికుడు మట్టి కు కూలడంతో అక్కడికక్కడే మతి చెందిన ఘటన సోమవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామపంచాయతీలో కార్మికుడిగా వీణవంక శంకర్ (50) పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా గ్రామంలో నీటి సరఫరా బాగు చేయడం కోసం పైపు లైన్ మరమత్తు పనులను, తోటి కార్మికుడు నల్లబెల్లి బాబుతో కలిసి పనిచేస్తున్నాడు. చేస్తున్న క్రమంలో ప్రమాద వశాత్తు పైన ఉన్న మట్టి ఒకసారిగా కూలడంతో వీణవంక శంకర్ అక్కడికక్కడే మతిచెందగా, నల్లబెల్లి బాబు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనిస్థానికులు కోరారు.

## కబ్జా చెరలో భీమారం శ్యామల చెరువు

- చెరువు శిఖంలోనే అక్రమంగా ట్రెంచ్‌కొట్టిన ప్రైవేట్ సర్వేయర్
- కొనసాగుతున్న అక్రమ కట్టడాలు - అడ్డుకున్న ఐబీ అధికారులు
- కలెక్టర్‌కు శాటిలైట్ మ్యాప్ నివేదిక అందజేసిన ఐబీ శాఖ

నవతెలంగాణ-హసన్‌పర్తి







హసన్‌పర్తి మండలం భీమారం శ్యామల చెరువు కబ్జా పర్వం కొనసాగుతోంది. కొంత మంది అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు చెరువును చేరపట్టి లూటీ చేసేందుకు కుట్రలు పన్నుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఐబీ డీఈ రాజు, ఏఈ శ్రీనివాస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెరువు స్థలానికి డిజీపీఎస్ (గూగుల్) సర్వే నిర్వహించి చెరువు విస్తీర్ణం, ఎఫ్ టీ ఎల్, బఫర్‌జోన్ హద్దులు నిర్ణయించి కలెక్టర్ కు నివేదిక అందజేశారు. భీమారం శ్యామల చెరువు సర్వే నెంబర్ 642 లో 67-22 ఎకరాల విస్తీర్ణం. కాగా ఇంకా ఎఫ్‌టీఎల్ విస్తీర్ణంతో పాటు 30మీటర్ల బఫర్‌జోన్‌కు మొత్తం కలిపి 99 ఎకరాలు ఉంటుందని ఐబీ అధికారులు తమ నివేదికలో వెల్లడించింది. అయితే ఈ నివేదిక కలెక్టర్ పరిశీలనలో అందగానే కొంత మంది కబ్జాదారులు ప్రైవేటు సర్వేయర్‌తో చెరువు స్థలంలో తప్పుడు ఎఫ్‌టీఎల్ హద్దులు నిర్ణయించి ట్రెంచ్ కొట్టడంతో స్థానికులు ఐబీ అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో ఐబీ డీఈ రాజు, ఏఈ శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత వ్యక్తులను అడ్డుకున్నారు. చెరువు స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపదితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. భీమారం చెరువు స్థలంలో కట్ట కింద ఇప్పటికే 8 గృహాలు, చెరువులోని 74 గృహాలు అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు చెబుతున్నారు. చెరువుస్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తే ఎంతటివారైన క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బీఆర్ఎస్ 'ఆత్మీయం'లో అసమ్మతీయం...

## సిట్టింగుల్లోగుబులు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ నాయకత్వం ఆదేశాలమేరకు నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలలో పలు నియోజకవర్గాల్లో అసమ్మతి బహిర్గతం కావడం అటు ఆ పార్టీ వర్గాలను, ఇటుపార్టీ నాయకత్వాన్ని నివ్వెరపరిచేలా చేస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, డోర్నకల్ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ పార్టీలోని వర్గపోరు బహిర్గతమైంది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో మంత్రి సత్యవతి రాథోడ్‌ను లక్ష్యంగా చేసుకొని ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుటుంబసభ్యులు విమర్శలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో తాజాగా మంత్రి సత్యవతి రాథోడ్ ఒక సమావేశంలో తాను పోటీ చేయాల్సివస్తే, పార్టీ అధిష్టానం కోరితే డోర్నకల్ నుండి మాత్రమే పోటీ చేస్తానని ప్రకటించడం గమనార్హం. ఇదిలావుంటే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు నన్ను ఆహ్వానించడం లేదని మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి నేరుగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, డోర్నకల్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలలో అసమ్మతి బహిర్గతమైంది. బిఆర్ఎస్ అధిష్టానం ఆదేశాల మేరకు అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళనాల పేరిట సమావేశాలను నిర్వహించి రానున్న ఎన్నికలకు పార్టీశ్రేణులను సమాయత్తం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలివుండడం, ఒక వర్గానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, మరోవర్గానికి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నాయకత్వం వహిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఆత్మీయ సమ్మేళనాలకు నన్ను ఆహ్వానించడంలేదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ప్రకటించారు. ఇక్కడ జరుగుతున్న వ్యవహారాలు సిఎం కేసీఆర్ దృష్టిలో వున్నాయని సైతం ప్రకటించడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో ఈ రెండు వర్గాల మధ్య పొసగడం లేదు. చాలాకాలంగా ఈఇద్దరు నేతల మధ్య వున్న వైరుధ్యాలు పార్టీలో గందరగోళ పరిస్థితిని నెలకొల్పాయి. నియోజకవర్గంలో ఈ ఇరువురు నేతల మధ్య సయోధ్య కుదర్చడం పార్టీపెద్దలకు సైతం తలనొప్పిగా పరిణమించింది. ఆత్మీయ సమ్మేళనాలలో ఐక్యతారాగంతో ముందుకు వెళ్లాల్సిన నేతలు పరస్పరం విమర్శలు గుప్పించుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ నియోజకవర్గంలో పార్టీ రెండుగా చీలివుండడం ఇదే కొనసాగితే భవిష్యత్ ఎన్నికల్లో పార్టీకి ఇబ్బందికరంగా మారే అవకాశం లేకపోలేదు. 'కడియం', 'తాటికొండ'ల మధ్య సఖ్యత కుదర్చకపోతే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు నష్టం తప్పదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

### మంత్రిపై 'రెడ్యా' ఆరోపణలు..

రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌పై డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఆత్మీయ సమ్మేళనంలో నేరుగా విమర్శలు ఎక్కుపెట్టారు. ఇదే వేదికపై ఎమ్మెల్యే రెడ్యానాయక్ కూతురు, మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు, ఎంపి కవితతోపాటు 'రెడ్యా' కుమారుడు సైతం మంత్రిపై విమర్శలు గుప్పించడం గమనార్హం. ఈ ఆత్మీయ సమ్మేళనం నేపథ్యంలో మంత్రి సత్యవతి రాథోడ్‌ను లక్ష్యం చేసుకొని ముగ్గురు నేతలు ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. తనను ఓడించడానికి కుట్ర చేసిందని నేరుగా 'రెడ్యా' ఆరోపణలు చేశారు. దీంతో డోర్నకల్‌లో చాలా కాలం తరువాత మంత్రి సత్యవతి, ఎమ్మెల్యే రెడ్యాల మధ్య విభేధాలు బహిర్గతమయ్యాయి.

### కుటుంబంలో ఐక్యతారాగం..

డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్.రెడ్యానాయక్ కుటుంబంలో ఐక్యతారాగం వినిపిస్తుంది. తాజాగా ఆ నియోజకవర్గంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో 'రెడ్యా' ఆయన కూతురు ఎంపి కవిత, కుమారుడు మూకుమ్మడిగా మంత్రి సత్యవతి రాథోడ్‌పై ధ్వజమెత్తడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఇటీవలి కాలం వరకు ఎంపి మాలోత్‌కవిత మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్‌నాశిస్తూ తన ప్రయత్నాలను ముమ్మరం చేయగా, తాజాగా డోర్నకల్ నియోజకవర్గంపై దృష్టి మళ్లించినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో కవిత మహబూబాబాద్ నియోజకవర్గాన్ని వదిలేసిందన్న వార్త హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ వచ్చే ఎన్నికల్లో తాను కాకుండా తనకుమార్తె కవితను ఎమ్మెల్యే బరిలో నిలిపే అవకాశాలు కనిపిస్తున్నాయి. రెండు నియోజకవర్గాలపై దృష్టి పెడితే నష్టం జరిగే అవకాశముందని భావించడం వల్లే ఎట్టిపరిస్థితిలో డోర్నకల్ నియోజకవర్గాన్ని వదులుకోవద్దనే యోచనతోనే ఆత్మీయ సమ్మేళనంలో మంత్రిపై నేరుగా ఆరోపణలు చేశారని పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవల ఎంపి కవిత మహబూబాబాద్ నియోజకవర్గంలో పర్యటించడం మానుకోవడం, పార్లమెంటు నియోజకవర్గంలో మహబూబాబాద్ నియోజకవర్గాన్ని మినహాయించి మిగతా నియోజకవర్గాల్లో పర్యటిస్తూ, మిగతా సమయం డోర్నకల్ నియోజకవర్గంలోనే ఎక్కువ సమయం కేటాయించడం చర్చనీయాంశంగా మారింది.

### పోటీ చేస్తే డోర్నకల్‌లోనే.. : మంత్రి సత్యవతి రాథోడ్

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాల్సి వస్తే డోర్నకల్ నియోజకవర్గం నుండే పోటీ చేస్తానని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. తాజాగా ఖైరతాబాద్‌లో డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు, స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈమేరకు మంత్రి వ్యాఖ్యానించడం గమనార్హం. పార్టీ నాయకత్వం తనను పోటీ చేయమన్న, నేను పోటీ చేయాలనుకున్న డోర్నకల్ నుండే పోటీ చేస్తానని వ్యాఖ్యానించడం గమనార్హం. దీంతో డోర్నకల్ బీఆర్ఎస్‌లో వర్గపోరు తప్పదనేది తేటతెల్లమైంది.

# కార్యకర్తలే నా బలగం : ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ

ఓట్లప్పుడు వచ్చే రాజకీయ నాయకున్ని కాదని నా బలం నా బలగం కార్యకర్తలే అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ అన్నారు. సోమవారం హన్మకొండ హంటర్ రోడ్ లోని అభిరామ్ గార్డెన్స్ లో 30, 31 డివిజన్ల బి ఆర్ ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దాస్యం మాట్లాడారు. నేను నా నియోజక వర్గ కార్యకర్తలకు, ప్రజలకు అన్నగా తోడుంటా అన్ని వేళలా అండగా నేనుంటానని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా అని, కేవలం ఓట్లప్పుడు వచ్చే రాజకీయ పార్టీ నాయకున్ని కాదని, నిత్యం మీతో ఉంటూ, మీలో ఒకడిగా ఉంటానన్నారు. సమైక్య రాష్ట్రంలో ఎమ్మెల్యే ఉన్న, ఇప్పుడు కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని అన్నారు. కానీ నాడు నియోజకవర్గ మొత్తానికి కేవలం ఐదు కోట్ల నిధులు కూడా రాని పరిస్థితి ఉండేదని నేడు వేల కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో తీసుకెళుతున్న అని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అన్నిరకాల, అన్నివర్గాల ప్రజలు ఉంటారని అన్నారు. రాజకీయం చేయడానికి కొందరు నాయకులు వస్తున్నారని, అలాంటి నాయకులు వరదలు, వానలు వచ్చినప్పుడు ఎక్కడికి పోయారని అడిగారు. గత ఎన్నికల్లో టిడిపి, కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన నాయకులు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నికల అయిపోయినాక కనుమరుగయ్యారని తెలిపారు. తాను మాత్రం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మధ్య ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్, పార్టీపై ఈ డివిజన్ ప్రజలకు నమ్మకం ఉందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. నగర జనాభా అధికంగా ఉన్న పశ్చిమ నియోజకవర్గంలోనూ రైతుబంధు రైతు బీమా వంటి పథకాల అమలవుతున్నాయని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఆరోగ్యలక్ష్మి వంటి వినూత్న కార్యక్రమాన్ని కేసీఆర్ చేపట్టారని తెలిపారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ అమరవీరుల కుటుంబాలకు సైతం అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు గుడిసెల్లో నివసిస్తున్న వారికి ప్రభుత్వం తరపున పట్టాలు అందిస్తానని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి అర్హులైన వారికి పట్టాలు అందిస్తానన్నారు. డివిజన్ లో ఉన్న ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ ద్వారానే లబ్ది పొందిన వారు ఉన్నారని శాంపేటలోని ఆటో యూనియన్కి కొంత సమస్య ఉన్నదని వారికి మా శ్రీచక్రఆటో యూనియన్ తరపున సాకరాల అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం 30 31 వ డివిజన్లోని 11,01276 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ లబ్ది దారులకు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ బాబు, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్‌రాజు యాదవ్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ బాబు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలం

**సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్**

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణం సుభాష్ కాలనీ లో ఇంటింటికి సిపిఐ కార్యక్రమం రెండవ రోజు కొనసాగుతుంది. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇంటింటికి కరపత్రం పంచుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానలపై సిపిఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. భూపాలపల్లి పట్టణంలో 30 వార్డుల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, ముఖ్యంగా ఇంటి ఇంటింటికి తిరుగుతున్న క్రమంలో కాలనీవాసులు అనేక సమస్యలు చెబుతున్నారని మంచినీటి ఎద్దడి బాగా ఉందని తెలియజేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ధరలు నియంత్రణించడంలో పూర్తిగా విఫలమైందని ధరలు పెరిగి పోవడంతో మధ్యతరగతి, పేదలపై పెను భారం పడిందని అన్నారు. ఉద్యోగాలు లేక యువకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై పేదల పక్షాన ఎర్రజెండా అండగా ఉంటుందని ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోరిమి సుగుణ, క్యాథరాజ్ సతీష్, ఏఐవైఎఫ్, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులునేరెళ్ల.జోసెఫ్,వేముల.శ్రీకాంత్, వేగులోపు.మమతా, ఆకునూరి.మమత, అనురాధ పాల్గొన్నారు.



## ధ్వని రిపోర్టర్ అంతక్రియలో పాల్గొన్న జడ్పిటిసి

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రానికి చెందిన ధ్వని రిపోర్టర్ అనారోగ్యంతో మతి చెందగా అంతక్రియలో పాల్గొని నివాళుల అర్పించిన జడ్పిటిసి గొర్రె సాగర్ సోమవారం మండల కేంద్రానికి చెందిన ధ్వని రిపోర్టర్ చేరి సంపత్(42) గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మతి చెందారు. కాగా స్వగ్రామంలోని చిట్యాల మండల కేంద్రంలో మతుడి అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు అంత్యక్రియల్లో జెడ్పిటిసి గొర్రె సాగర్ పాల్గొని నివాళులర్పించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు ఆయన ఆత్మ శాంతి చేకూరాలని కోరారు ఈ అంతిమయాత్రలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కట్కూరి మొగిలి ఆకుల హరీష్ గుర్రం చందు సామలదంజయ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ మాజీ మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి పాండ్రాల వీరస్వామి వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబుటౌన్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ పెరుమండ్ల రవీందర్ గౌడ్ రమణాచారి అల్లం రవీందర్ కొత్తూరి రాజు బైరం భద్రయ్య అల్లం తిరుపతి ఇంచార్జి సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచందర్ లండే శివాజీ నైన్ పాక యూత్ ప్రెసిడెంట్ గుండు నగేష్ ఆకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ, యూత్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ, యూత్ కమిటీలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. గంగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా చీర సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా జిల్లాల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా భూక్య దశరత్ నాయక్, కార్యదర్శిగా గుర్రాల నరేష్, కోశాధికారిగా దాసరి రాజయ్య, అధికార ప్రతినిధిగా నీలాల రాజయ్య, సంయుక్త కార్యదర్శిగా పప్పుల రామకష్ణ, గంగారం గంగారం యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా గద్దల మహేష్, అధ్యక్షులుగా కనకం రాకేష్, ఉపాధ్యక్షులుగా ఉడుత తిరుపతి, నెహ్రూ, కుంభం సంపత్, ప్రధాన కార్యదర్శిగా నగునూరి కుమార్ చారి, కార్యదర్శిగా సయ్యద్ షారుక్, కోశాధికారిగా షేక్ రహీం, అధికార ప్రతినిధిగా చల్ల ప్రశాంత్, ప్రచార కార్యదర్శిగా బొమ్మన ప్రవీణ్, సంయుక్త కార్యదర్శిగా పప్పుల రవితేజ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నియమితులైన ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా, చిత్తశుద్ధితో, నీతి నిజాయితీలతో పార్టీ ఆదర్శాలు, ఆశాలు కట్టుబడి పనిచేసి, కాంగ్రెస్ పార్టీ గౌరవాన్ని పెంచాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆంగోత్ సుగుణ, స్థానిక సర్పంచ్ తేప్పల దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సిహెచ్ తిరుమల తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు చీమల సందీప్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, మహిళా అధ్యక్షురాలు ఎంపిటిసి జాడి మహేశ్వరి రమేష్, ఉపసర్పంచ్ సేనం సమ్మయ్య, యూత్ ప్రధాన కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అధైర్యపడవద్దు అండగా ఉంటా

**జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్**

**భాదితునికి ఎల్ఓసి అందజేత**

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన తిప్పనపల్లీ మల్లయ్య అనారోగ్యంతో భాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గారిని సంప్రదించగా వారు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 3,00,000 (మూడు లక్షల) రూపాయల ఎల్.ఓ.సి మంజూరు చేపించిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మంజూరైన ఎల్ వో సి ని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గారి వ్యక్తిగత సహాయకులు నిమ్స్ హాస్పిటల్ కిసోమవారం వెళ్లి మల్లయ్యకు అందజేయడం జరిగింది..

## బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని ప్రతాపగిరి గ్రామంలో ఇటీవల మతి చెందిన గడ్డం చంద్రక్క కుటుంబ సభ్యులను భూపాలపల్లి జిల్లా నాయకులు జక్కు రాకేష్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. జక్కు రాకేష్ వెంట కూర వెంకటేశ్వర్ రావు, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, ఉప సర్పంచ్ బెండ క్రాంతి, రవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు

**544 ఇండ్లను లబ్దిదారులకు లాటరీ పద్ధతి ద్వారా కేటాయింపు**

**త్వరలో మరో 416 డబుల్ బెడ్ రూం ఇండ్ల అందిస్తాం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

నవతెలంగాణ-భూపాలపల్లి

పారదర్శకంగా అర్హులకు లాటరీ పద్ధతి ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తున్నామని భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు ఎంపిక కాబడిన 544 మంది లబ్ధిదారుల సమక్షంలో డ్రా , లాటరీ ప్రక్రియ ద్వారా బ్లాక్, ఫ్లోర్ లను సోమవారం స్థానిక ఇల్లందు క్లబ్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి కేటాయింపు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి 100% సబ్సిడితో పూర్తి ఉచితంగా పేదలకు అందిస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు మాత్రమే పంపిణీ చేస్తున్నామని, లబ్ధిదారుల జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే అభ్యంతరాలు తెలియజేస్తే విచారణ చేపట్టి ఎప్పుడైనా రద్దు చేసే అవకాశం కలెక్టర్ వద్ద ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా బ్లాక్ లో ఫ్లోర్లలో ఇండ్ల కేటాయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మంచి రోజు తీసుకునే త్వరలో లబ్ధిదారులు వారికి కేటాయించిన ఇంటిలో గహప్రవేశం చేయాలని ఆయన సూచించారు. భూపాల పల్లి పట్టణంలో మరో 416 ఇండ్ల నిర్మాణం వేగంగా జరుగుతుందని, త్వరగా ఆ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేసి లబ్ధిదారుల ఎంపిక చేసి అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో రెండు ఫేస్ లలో



960 ఇండ్ల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని, వీటిలో 544 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసామని, మనకు వచ్చిన దాదాపు 5 వేల దరఖాస్తులలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అర్హులను ఎంపిక చేసి వాటిలో నుంచి లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న 416 డబుల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి మరో రెండు నెలల్లో వాటిని సైతం పారదర్శకంగా కేటాయింపులు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన 544 లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు సైతం లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టి.ఎస్. దివాకర , మున్సిపల్ కమిషనర్ పి అవినాష్, మున్సిపల్ ఛైర్పర్సన్ వెంకట రాణి సిద్దు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, బానోత్ రజిత జుములాల్ ,మున్సిపల్ అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ మురికి నీరు మాకొద్దు

**ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు**

**సిపిఐ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ముందు మహిళల ధర్నా**

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

మిషన్ భగీరథ ద్వారా వచ్చే మురికి నీరు త్రాగడానికి పనికి రావని, ఆ నీరు మాకు వద్దే వద్దని జయశంకర్ జిల్లా కేంద్రం యాదవ కాలనీకి చెందిన మహిళలు సోమవారం ఖాళీ బిందెలతో, మురికి నీరు బాటిల్స్ తో జిల్లా కేంద్రంలోని సింగరేణి జీఎం కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. సింగరేణి సంస్థ కాలనీలకు నీరు సరఫరా చేసినప్పుడు ఏ ఇబ్బంది కలగలేదని, ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా గోదావరి నీరు సరఫరా చేస్తున్న సందర్భంలో ఎటువంటి ఫిల్టర్ చేయకుండా కలుషిత నీరు అందించడం, అది కూడా రెండు మూడు రోజులకు ఒకసారి రావడంతో రోజువారి వాడకానికి నీటి సమస్య ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీ వాటర్ బాటిల్స్ లో కలుషిత మంచినీరు పట్టుకువచ్చి జీఎం కార్యాలయం ముందు ప్రదర్శించారు. ఇటువంటి నీరు ఎవరైనా తాగుతారా, తాగితే వారి ఆరోగ్య పరిస్థితి ఏంటి అని



మహిళలు మండిపడ్డారు. మిషన్ భగీరథ నీరు మాకు వద్దే వద్దు, సింగరేణి కాలనీలలో పలు బోర్లు వేసి మంచినీరు సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ ఆధ్వర్యంలో జీఎం శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు.



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-గణపురం

మతసామరస్యానికి ప్రతిగా ఇఫ్తార్ విందు అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి చెల్పూర్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సర్వమత సామరస్యం పాటిస్తూ అన్ని మతాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం లకు గిఫ్ట్ ప్యాక్ ఇస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు ఎంపీటీసీలు సుధర్మ మలహలరావు. చెన్నూరి రమాదేవి మధుకర్. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి. టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పొలుసాని లక్ష్మీనరసింహారావు. తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ బట్టలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు రంజాన్ గిఫ్టులు మంజూరు చేయగా సోమవారం మహదేవపూర్ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో రంజాన్ గిఫ్ట్ లను తాసిల్దారు శంకరయ్య ఆధ్వర్యంలోమండలానికి 300 మందులు కాగా వాటినే ఈరోజు పంపిణీ చేశారుమండలానికి 300గిఫ్టులు మంజూరు కాగా వాటిని పంపిణీ చేశారుమరో వంద మందికి అవసరం ఉన్నందున వాటినే రేపట్లోకి పంపిణీ చేస్తామని తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుడాల అరుణ నివాస్ గ్రామ సర్పంచ్ శ్రీపతి బాపు డిప్యూటీ తాసిల్దార్ కష్ణ ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం గుమ్మళ్లపల్లి గ్రామానికి చెందిన కొలుగూరి తిరుపతి కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. గుమ్మలపల్లి బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సాయి రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి దష్టికి తీసుకెళ్లారు తిరుపతికి అండగా ఉండాలని కోరారు. నారాయణరెడ్డి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పతో, కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ గంగాధర్ తో మాట్లాడి నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతికి ప్రభుత్వం అందించే ఆరోగ్య శ్రీ పథకంతో ఎలాంటి ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని చరవాణి ద్వారా కోరారు. హైదరాబాద్ హాస్పిటల్ కి వెళ్ళడానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి, రమేష్, టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దంపేట గ్రామంలో కాటన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలోసోమవారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్డ్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా క్షణంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. అభివద్ధి నిరోధకులైన మావోయిస్టులకు ప్రజలు సహకరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామంలో అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని తెలిపారు. నిషేధిత గుట్కా గుడుంబా విక్రయిస్తే చర్యలు తప్పమన్నారు. కార్యక్రమంలోసర్పంచ్ సత్యసాగర్ గ్రామస్తులు పోలీసులు పాల్గొన్నారు



## పిహెచ్‌సిలో కుక్క కాటుకు వ్యాక్సిన్ లేదట.!

**రోగులపై డాక్టర్ల దురుసు ప్రవర్తన**

**పీహెచ్ సి ముందు బాధితుల ధర్నా**

**విలేకరులపై చిందులేసిన డాక్టర్లు**

నవతెలంగాణ-గణపురం

గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్క కాటుకు వ్యాక్సిన్ లేదట ఇదేందని ప్రశ్నించిన రోగుల పై డాక్టర్లు దురుసుగా ప్రవర్తించడ%శీ%తో పిహెచ్ సి ముందు బాధితులు సోమవారం ధర్నా చేసిన సంఘటన గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం నగరంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగ రవీందర్. ఆయన భార్య మంజుల. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. తాము పిచ్చికుక్క కరిసిన గేదె పాలు తాగామని తమకు వ్యాక్సిన్ ఇవ్వాలని మొరపెట్టుకున్నారు. దీంతో అక్కడ ఉన్న డాక్టర్ రచన. డాక్టర్ అనూష. లు మీ ఊరు నగరంపల్లి కనుక మేము వ్యాక్సిన్ ఇవ్వమని. అయినా కుక్క కరిచిన గేదే పాలు తాగితే ఏమి కాదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో బాధితులు ఒక ఎండి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కు ఫోన్ చేసి తెలుసుకున్నారు. దీంతో ఆ డాక్టర్ కచ్చితంగా వ్యాక్సిన్ వేసుకోవాలని చెప్పడంతో ఆ ఇద్దరు మళ్లీ డాక్టర్ల వద్దకు వచ్చి బ్రతిమిలాడారు. అయినప్పటికీ డాక్టర్లు మా దగ్గర వ్యాక్సిన్ లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో బాధితులు చేసేది ఏమీ లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా చేశారు.

**విలేకరులపై చిందులేసిన డాక్టర్లు**

కుక్క కాటుకు వ్యాక్సిన్ లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో బాధితులు గణపురం మండల విలేకరులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి వెళ్లిన విలేకరులు ఫోటో తీస్తుండగా డాక్టర్ రచన విలేకరులపై చిందులేసింది. పర్మిషన్ లేకుండా ఫోటోలు ఎలా తీస్తున్నావంటూ ప్రశ్నించింది. విలేకరులపైనే ఇలా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్న డాక్టర్లు రోగులపై ఎలా ప్రవర్తిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన ఇద్దరు వైద్యులపై వేటు వేయాలని సీనియర్ వైద్యులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## దళితులను కించపరిచేలా ప్రచురణపై ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్ రావు.

త్రివేణి గళం అనే ఆన్ లైన్ పత్రికలో ఇటీవల వచ్చిన వార్త దళితులను కించపర్చేవిధంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు మంత్రి రాజ సమ్మయ్య సోమవారం కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితుల ఆత్మగౌరవం, మనోభావాలను దెబ్బతినే విధంగా ప్రచురించిన పత్రిక మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటూ, ఎసి,ఎస్టీ అట్రాసిటీ కేస్ పెట్టాలని డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్ రావు.

మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు దుంద్ర ఓదేలు భార్య దుంద్ర గట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న 18 సంవత్సరాల క్రితం కొయ్యూర్ ఎస్ఐ విధులు నిర్వహించిన ప్రశాంత్‌రెడ్డి సోమవారం మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ మావోయిస్టు అబ్బనవేన ఓదేలును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, కొండ రాజమ్మ,మమత, చినమల్లు, ఐలయ్య,కుమార్ పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలపై వేగంగా స్పందించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి**

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజల సమస్యలపై జిల్లా పోలీసులు సత్వరం స్పందిస్తూ, బాధితుల మన్ననలు పొందాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 16 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ వారం ఎక్కువగా భూ సమస్యలు, , కుటుంబ సమస్యలు, రియల్ ఎస్టేట్ సంబంధిత, చిట్ ఫండ్ డబ్బులు ఇవ్వటం లేదని, ఫిర్యాదు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పోలీసులు పనిచేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, పిర్యాదులు స్వీకరించి ,సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించాలని, అలాగే బాధితులకు భరోసా, నమ్మకం, కలిగించి, చట్ట పరంగా న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.



## లాభసాటి పంటలపై దృష్టి సారించాలి

నవతెలంగాణ -మహాముత్తారం

రైతులు లాభ సాటి పంటలపై ద్రుష్టి సరించాలని ఉద్యాన శాఖ అధికారి రమేష్ అన్నారు. సోమవారం మహ ముత్తారం మండలంలోని ములుగు పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అధ్యక్షతన వ్యవసాయ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఉద్యాన శాఖ అధికారి డి. రమేష్ మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ యొక్క సాగు విశిష్టత ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు మరియు ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ వివరాలను ఆయా రైతు వేదికలలో రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే పామాయిల్ పంట రైతులకు అనేక ప్రయోజనాలను చేకూర్చుతుంది అన్నారు. ఆయిల్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని మండల వ్యవసాయ అధికారి కి గాని, అలాగే ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులకు గాని, ఉద్యాన శాఖ అధికారులకు గానీ వారికి దరఖాస్తులను అందించవలసిందిగా కోరడం జరిగింది.మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆదాయం సమకూరుతుందన్నారు. పామాయిల్ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండకపోవడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు మరియు ఖచ్చితమైన మార్కెట్ సదుపాయం ఉండడం వలన పక్కా నీటి వ్యవస్థ కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు ఆసక్తి కనబరచాలన్నారు అలాగే ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు, డ్రిప్పు పరికరాలకు మరియు నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ విస్తరణ అధికారి శివకష్ణ, ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి రాందాస్, రైతు బంధు సమితి అధ్యక్షులు జగపతి రావు, రైతులు పాల్గోన్నారు.



## మిషన్ వాత్సల్య మార్గదర్శకాల స్పాన్సర్షిప్ దరఖాస్తులు తీసుకోవాలి

**ధ్రువ పత్రాల పరిశీలన జాగ్రత్తగా చేయాలి**

**జిల్లా సంక్షేమాధికారి టి శైలజ**

నవతెలంగాణ - చిట్యాల

మిషన్ వాత్సల్య మార్గదర్శకాల ప్రకారమే అర్హుల నుండి స్పాన్సర్షిప్ కొరకు దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా సంక్షేమాధికారి టి శైలజ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు. సోమవారం సీడీపీఓ అవంతి అధ్యక్షతన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు స్థాయి సమావేశానికి బాలల సంక్షేమ సమితి సభ్యులు దామోదర్ తో కలిసి డీడబ్ల్యుఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీడబ్ల్యుఓ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో స్పాన్సర్షిప్ పథకానికి అర్హులను గుర్తించి దరఖాస్తు చేసుకునేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే అనాధ, పాక్షిక అనాధ, పేద, భిక్షాటన చేస్తున్న, వదిలివేయబడిన, దీర్ఘ కాలిక వ్యాధులకు గురైన బాలలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. అంగన్వాడీ టీచర్లకు ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత జిల్లా బాలల పరిరక్షణ అధికారులతో నివత్తి చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. స్పాన్సర్షిప్ గైడ్ లైన్స్ ప్రకారం అన్ని ధ్రువ పత్రాలు జత చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సేకరించిన దరఖాస్తులను అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్లు, సీడీపీఓ లు దవీకరించి డీసీపీయూ సిబ్బంది సహకారంతో బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశ పెట్టాలని అన్నారు. అనంతరం డీసీపీయూ అధికారులు సదరు దరఖాస్తులను స్పాన్సర్షిప్ అండ్ ఫాస్టర్ కేర్ అప్రూవల్ కమిటీ ముందు ప్రవేశ పెట్టి వారి అనుమతితో అర్హులకు నెలకు నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తారని అన్నారు. అనంతరం బాలల సంక్షేమ సమితి సభ్యులు దామోదర్ అంగన్వాడీ టీచర్లు బాలలతో ప్రవర్తించే విధానాలపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బాలల సంరక్షణ అధికారి వెంకటస్వామి, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి సూపరువైజర్లు జయప్రద, సరోజన, రజిత, మాధవి, డీసీపీయూ ఔట్ రీచ్ వర్కర్ సోషల్ కుమార్, చైల్డ్ లైన్ టీం సభ్యులు రాంచరణ్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## సమ్మెకు సహకరించాలి

నవతెలంగాణ- మల్హర్ రావు

ప్రభుత్వం విఓఏలకు ఇచ్చిన హామీలు అమలు ఏప్రిల్ 4 నుంచి 16 వరకు చేపట్టిన నిరవధిక సమ్మెకు స్పందించకపోవడంతో ఈ సమ్మెను యథేచ్ఛగా కొనసాగిస్తున్నట్లుగా తెలియయడం జరుగుతుందని ఇందుకు పోలీస్ అధికారులు సహకరించాలని కోరుతూ విఓఏ అధ్యక్షురాలు అక్కల ప్రమీలా ఆధ్వర్యంలో కొయ్యూర్ ఏఎస్ఐ కుమార స్వామికి వినపత్రాన్ని అందజేశారు. ఎపిఎం కమల, సిసిలు ప్రయివేటు సిబ్బంతో తమ పనులు నిర్వహిస్తున్నారని, తమ సమ్మెకు సహకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిసిలు తమ బుద్ధి మార్చుకొని సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విఓఏ లు పాల్గొన్నారు.


## ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణ

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**

ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈపరీక్షల కోసం జనగామలో 3, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 3, జిల్లా వ్యాప్తంగా మొత్తం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. 285 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు, 666 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్నారని, పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు మధుమోహన్, కృష్ణవేణి, ఎసిపి దేవేందర్‌రెడ్డి, డిఇఒ రాము, డిఐఇఒ భైరి శ్రీనివాస్, ఎన్పీడిసిఎల్ ఎస్సీ వేణుమాధవ్, ఆర్టీసి డిఎం జోత్స్న, మున్సిపల్ కమీషనర్ రజిత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్ గౌడ్, పోస్టల్ డిపిఎం ప్రసాద్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.









## ఒప్పంద ప్రాతిపదికన నియామకం

**నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్**

మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాక ఆధ్వర్యంలో జిల్లా హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ పథకంలో ఒప్పంద ప్రాతిపదికన పలువురు ఉద్యోగులను నియమిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్-1, జెండర్ స్పెషలిస్టు-1, స్పెషలిస్టు ఇన్ ఫైనాన్సియల్ లిట్రసీ-1, మల్టి లాస్క్ స్టాఫ్-1 భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఖాళీలన్నీ మహిళలకే రిజర్వు చేయబడ్డాయన్నారు. ఇతర వివరాల కొరకు కలెక్టరేట్‌లోని జిల్లా కార్యాలయం (రూం.నెం.జి.6) గ్రౌండ్ ఫ్లోర్‌లో సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ నెల 19 నుండి 29 వరకు ధరఖాస్తులను సమర్పించాలని కోరారు.


## నాగారంలో రెండవ విడత కంటివెలుగు

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

మండలంలోని నాగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారికంగా గ్రామ సర్పంచి బొట్ల భాస్కర్ సోమవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ గొరిగె మదార్, కళ్లెం మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాస్ రెడ్డి, గొరిగె అనిల్, గానుగుపాటి శ్రీనివాస్ రెడ్డి, కందుల కనకరాజు, కొలుపుల నాగరాజు, గొల్లపల్లి ఎల్లగౌడ్, ఎంపీడీవో మల్లికార్జున, పంచాయతీ సెక్రెటరీ, కంటి వెలుగు వైద్యుల బృందం ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**నవతెలంగాణ-లింగాలఘనపురం**



మండల కేంద్రములో అనారోగ్యం కారణంగా మరణించిన టీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కారంపూడి శ్రీనివాస్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు కడియం శ్రీహరి సోమవారం పరామర్శించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వంగ నాగరాజు, మార్పు శ్రీనివాస్ రెడ్డి, చౌదరపల్లి విజయ్ భాస్కర్, పోకల శంకరయ్య, వేముల క్రిష్టా రెడ్డి, మీసాల క్రిష్ణ, మోహన్ రెడ్డి, కడ్దూరి సోమిరెడ్డి, ఏదునూరి వీరన్న, ఏడుకొండలు, కూకట్ల మల్లయ్య,జాని,గొరిగె మధార్, నాగరాజు, విజయ్ మనోహర్,ఎడ్ల రాజు, మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దశలవారీగా అన్ని కాలనీలకు సీసీ రోడ్లు

**ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

**నవతెలంగాణ-మహబూబాబాద్**



పట్టణంలో దశలవారీగా అన్ని కాలనీలకు సిసి రోడ్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని 24వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని లెనిన్‌నగర్‌లో 14వ ఆర్థిక సంఘం నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు,యాదవనగర్‌లో పట్టణ ప్రగతి నిధుల నుండి 14.99 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరాకాలనీలో మన ఊరు మన బడి కార్యక్రమంలో 21.94లక్షలతో అభివృద్ధి చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ఇందిరా కాలనీలో 5లక్షల రూపాయలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, గద్దె రవి, ఏఈ సురేష్, మార్నేని రఘు, మార్నేని కిరణ్, షేక్ ఖలీల్, డౌలగర్ శంకర్,నాయకులు గోపాల్, నాగరాజు, అర్జున్, అధికారులు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్**

**నవతెలంగాణ-పెద్దవంగర**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలుగేళ్ల ప్రొహిబిషన్ కాలం పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట తమ న్యాయపరమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం నల్ల బ్యాడ్జీతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించిన కార్యదర్శులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు. మూడేళ్ల ప్రొహిబిషన్ ఉన్న కాలాన్ని నాలుగేళ్లు చేసినా భరించామని.. ఇప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో అవార్డులు సాధించడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తమవంతు సహకారం అందిస్తున్నామన్నారు. జిల్లాలో జూనియర్ కార్యదర్శులు 370 మంది ఉన్నారని, తమను వెంటనే రెగ్యులర్ చేయడంతో పాటు ప్రొహిబిషన్ పిరియడ ను సర్వీసుగా గుర్తించాలని, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను (ఓపీఎస్) జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను పరిష్కరించకుంటే ఈ నెల 28 నుంచి విధులు బహిష్కరించి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రవి, వీరన్న, మణికుమార్, రాజు, వెంకన్న, జగదీష్, గీత, రజిత, పావని, రమాదేవి పాల్గొన్నారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు**

## కరెంట్, మంచినీటి సౌకర్యం కల్పించాలి

**కేవీపీఎస్, సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన**




**నవతెలంగాణ-లింగాలఘనపురం**

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు వెంటనే కరెంటు, మంచినీటి సరఫరా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కెవిపిఎస్, సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవాదానం మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల కిత్రం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు పంపిణీ చేయడం లేదన్నారు. అర్హులైన పేదలకు ఎంపిక చేసి ఇండ్లు పంపిణీ చేయకుండా అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఇల్లు లేని నిరుపేద ఏడాది నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తలదాచుకున్న వారి కనీస సౌకర్యాలు కల్పించకుండా ఉన్న కరెంటును,మంచినీటి సరఫరా నిలిపివేత పై మండిపడ్డారు. లబ్ధిదారులతో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్ కూడిన వినతిపత్రం తహశీల్దార్ అంజయ్య అందజేశారు. ఇప్పటికే నా అధికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు లలిత, సిపిఎం మండల కార్యదర్శి కరుణాకర్,నాయకులు అంజయ్య, శంకరయ్య, ఉప్పలయ్య, సూల్తాన, రవళి, లబ్ధిదారులకు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ

**నవతెలంగాణ-లింగాలఘనపురం**

స్వయం ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని వనపర్తి గ్రామంలో వంగ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్ అధ్యక్షతన శ్రీ కల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ కుట్టు మిషన్ ఎంతో ఉపయోగకరమని మా కుటుంబం ఎదుగుదలకు దోహద పడిందన్నారు. మహిళలకు శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సర్పంచ్ తెలిపారు. ఎంపీటీసీ గోలి రాజరెడ్డి, మడుపు చంద్రయ్య దేవుడి మంజుల, శ్రీకల్ప ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ఆలేటి కల్పలత శిక్షణ పొందిన మహిళలకు సబ్సిడీపై మహిళలకు కుట్టు మిషన్లతో పాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమగాని పద్మ, వంగ నిర్మల, వంగ ఉపేంద్ర, ధర్నా శ్రీదేవి, ఎండి హలీమా, టీచర్ దామెర పద్మ, లావణ్య మహిళలు పాల్గొన్నారు.



# కల్లాల్లో ధాన్యం... కొనుగోళ్లు శూన్యం...

### ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురుచూపులు - ఎండను సైతం లెక్కచేయని అన్నదాత



**నవతెలంగాణ-పాలకుర్తి**

గత పది రోజులుగా వరి కోతల్లో నిమగ్నమైన రైతులు కోసిన ధాన్యాన్ని కల్లాలకు తరలిస్తున్నారు.కల్లాల్లో ధాన్యం రాశులునిల్వ ఉన్నప్పటికీ అధికారులు ధాన్యం కొనుగోల్లు చేసేందుకు నిర్లక్ష్యం చేయడంతో ధాన్యం రాశులు కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులు పోసిన రైతులు కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. రబి సాగులో రైతు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ జిల్లాలో ఎక్కడ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం శోచనీయం. కోసిన ధాన్యాన్ని రైతులు ఎండను సైతం లెక్కచేయకుండా గత పది రోజులుగా ఆరబెట్టుకుంటూ రాసులుగా పోయడం తలకు మించిన భారంగా మారింది. జిల్లాలో సుమారు లక్ష 90 వేల ఎకరాల్లో వరి సాగు చేయడంతో రైతులు వరి కోతల్లో బిజీబిజీగా ఉన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారని ఎదురుచూస్తున్న రైతులకు నిరాశే మిగులుతుంది. గత పది రోజుల క్రితమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటన చేసినప్పటికీ ప్రకటనను అమలు చేయడంలో అధికారుల జాప్యం ధాన్యం కొనుగోలు చేయకపోవడానికి నిదర్శనంగా మారింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నేటికీ కాంటాలు, పరదాలు, మాచర్ మిషన్లు, వేయింగ్ మిషన్లు అందకపోవడం గమనర్హం. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇవ్వకపోగా, కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగులు చేరకపోవడంతో కొనుగోలు కేంద్రాల పట్ల రైతుల్లో నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి. మండే ఎండలో ధాన్యం రాశులను వెడల్పు చేసి ఆరబోయడం, ఆ తర్వాత రాశులుగా పోయడం భారంగా మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుచున్నారు.

**రెండు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : డిఆర్‌డిఓ రామ్‌రెడ్డి**



జనగామ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 200 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు రోజుల్లో ప్రారంభిస్తాం. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పని చేసే నిర్వాహకులకు నేడు కలెక్టర్ కార్యాలయంలో శిక్షణ ఇస్తున్నాం. శిక్షణ ఇచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నాం. ఇప్పటివరకు 50 శాతం కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగులు, కాంటాలు, మ్యాచర్ మిషన్లు, వేయింగ్ మిషన్లను అందించాం. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం. కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తాలు లేకుండా ఉన్న ధాన్యాన్ని మాత్రమే తీసుకువచ్చి మద్దతు ధర పొందాలి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రైతులు సహకరించాలి.

# వివోఏల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

**నవతెలంగాణ-బయ్యారం**

ఇందిరా క్రాంతి పథకంలో క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యతని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో ఐకెపి వివోఏల నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. డ్వాక్రా వ్యవస్థలో పునాది రాళ్లుగా పని చేస్తున్న ఐకేపీ వివోఎలు న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహించిన ప్రభుత్వం స్పందించక పోవడం వల్లనే నిరవధిక సమ్మెకు దిగామని వివరించారు. విఓఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చూపు తగదని విమర్శించారు. వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వ్యక్తిగత ఖాతాల్లోనే వేతనాలు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై జిల్లాలోని విఓఏలంతా సమ్మెకు కలిసి రావాలని, పట్టుదలగా పోరాడాలని ఆయన కోరారు. ఈ సమ్మెకు కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోత్ రాము నాయక్, సేవాలాల్ సేన నాయకులు భూక్యా రవి నాయక్ సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, నాయకులు వెన్ను మోహన్, రాము, విఓఏ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల వసంత, గొగ్గెల కష్ణకుమారి, నాయకులు జంపాల శ్రీనివాస్, భానోత్ లలిత, గుండగాని సతీష్, కొండ మహేశ్వరి, బాణోత్ సుజాత, కటకం పార్వతి, ఎస్కే ఆరిఫా, ఎల్లంకి భారతి, పద్మ మంజుల, జానకి, సునిత, జీవిత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**వీకేపీ విఓఏల సమస్యలను పరిష్కరించాలి : బానోత్ రామునాయక్**

స్థానిక మెయిన్ రోడ్ దగ్గర వీకెపి విఓఏల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజక వర్గ నాయకులు బానోత్ రాము నాయక్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల సమస్యలపై పట్టించుకునే సమయం లేదా అని ప్రశ్నించారు. వీకేపి విఓఏల డిమాండ్స్ ఏదైతే ఉందో వెంటనే పరిష్కరించాలని అన్నారు. అదే విదంగా వారికీ ఉద్యోగ భద్రత, కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికీ ఐడి కార్డు మరియు 10లక్షల ఆరోగ్య బీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. వికెపి విఓఏలతో వెట్టిచాకిరీ చేయించుకొని వారికీ కనీసం భద్రత లేకుండా పోయిందని ప్రభుత్వం మీద మండిపడ్డారు. వారికీ ఎటువంటి కండిషన్లు లేకుండా విఓఏలతో ఆన్లైన్ పనులు చేయించకుండా చర్య తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అర్హులైన విఓఏలకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతూ విఓఏలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# ఈ ఒక్కసారి... నాకే అవకాశం ఇవ్వండి...

**ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్**

**నవతెలంగాణ-చిన్నగూడూరు**



వచ్చే ఎన్నికల్లో కూడా ఈ ఒక్కసారి నాకే అవకాశం ఇవ్వాలని అని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్నికి ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం ఒక దేవాలయం అని ప్రజలందరూ నాదేవుళ్లని నేను ఒక ప్రజా సేవకుడుని అని అన్నారు. ఏడుసార్లు పోటీ చేస్తే ఆరుసార్లు గెలిపించారు అన్నారు. సభ వేదికపై నుండి మీ అందరికీ పాదాభివందనాలు చేస్తున్న. సేవ చేసే భాగ్యం అందరికీ రాదు. మీ అందరి కృషి వల్లనే సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. మీ అందరి యొక్క బలంబలగంతో నన్ను గెలిపిస్తున్నారని అన్నారు. నేను గెలిచాక 99 శాతం ప్రతి గ్రామానికి, తండాకు తారు రోడ్లు వేశానని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాళేశ్వరం నీళ్ల తీసుకువచ్చి డోర్నకల్ నియోజకవర్గం చివరి ఆయకట్టు వరకునీళ్ల అందిస్తున్న అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపు కోసం బీఆర్ఎస్ శ్రేణులు సైనికుల కృషి చేయాలన్నారు. కేసీఆర్ వంటి విజ్ఞాన సంపద కలిగిన ముఖ్యమంత్రి ఉండడం అదృష్టం అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి వసూలు చేసే టోడు అని అన్నాడు. రాహుల్ గాంధీని సస్పెండ్ చేస్తే టీపీసీసీ అధ్యక్షునిగా కనీసం నిరసన కార్యాచరణ ప్రకటించలేదని అన్నాడు. అదే నేను అయితే రాష్ట్రం మొత్తం హల్చల్ చేసేటోన్ని అని అన్నాడు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎన్ని డ్రామాలు చేసిన వాళ్ల ఉనికి కోసమే తప్ప ఏం లేదన్నారు. ఎమ్మెల్సీ రవీందర్రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి అతి తక్కువ కాలంలోనే దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ మాదిరిగా దేశం మొత్తం అభివృద్ధి జరగాలనదే బీఆర్ఎస్ యొక్క ఉద్దేశం అన్నారు. ఎంపీ కవిత మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ కేసీఆర్ కుటుంబ సభ్యులపై కుట్రపూరితంగా అనేక అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులంతా ఐక్యమత్యంతో ఉంటు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ నాయకులు రవిచంద్ర, ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి, జెడ్పిటిసి మూల సునీత మురళీధర్ రెడ్డి, రైతు మండల కోఆర్డినేటర్ మంగపతి రావు, జిల్లా రైతు సమితి సంఘం సభ్యురాలు అరుణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంసింగ్, నాయకులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, చెన్నయ్య చెన్నారెడ్డి, వైస్ ఎంపీపీ వీరయ్య, మండల కోఆప్షన్ సభ్యులు మోసిన్ బేగ్, ఉపేందర్, శ్రీరాములు, యూత్ అధ్యక్షుడు మురళి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు మల్లయ్య, 10 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప సాంస్కృతిక కార్యక్రమాలను దిగ్విజయం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్**

**నవతెలంగాణ-ములుగు**

ప్రపంచ వారసత్వ దినోత్సవం పురస్కరించుకొని శిల్పం వర్ణం కృష్ణం పేరుతో యునెస్కో గుర్తింపు పొందిన రామలింగేశ్వర స్వామి (రామప్ప) దేవాలయం ప్రాంగణంలో మంగళవారం 18 తేదీన సాయంత్రం 5 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ బడతాయని, జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్ కోరారు. సోమవారం వెంకటాపూర్ మండలంలోని పాలంపేట (రామప్ప) దేవాలయం ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ దినోత్సవాల ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్,డిఆర్ఓ రమాదేవితో కలసి పర్యిలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి. గణేష్ మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్, మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో పాటు ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు,జిల్లా ఉన్నతాధికారులు అధిక సంఖ్యలో పాల్గొననున్నట్లు వివరించారు. ప్రపంచ వారసత్వ వేడుకలకు ములుగు జిల్లా వెంకటాపూర్ ప్రఖ్యాత రామప్ప దేవాలయం సిద్ధమైనదని,18న శిల్పం వర్ణం కృష్ణం ఈ కార్యక్రమం జరుగునుందన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలతో దేవాలయ ప్రాంగణం మారుమోగునందుని పలువురు సినీ ప్రముఖులు కళాకారులు సందడి చేయనున్నారు. ప్రఖ్యాత డ్రమ్స్ కళాకారుడు శివమణి మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ తమన్‌తో పాటు మరికొందరు సినీ ప్రముఖులు కళాకారుల ప్రదర్శనలు ఉంటాయని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవి గణేష్ ప్రకటించారు.అరబీ ఇనిస్టిట్యూట్ వారి వాయిలిన్‌తో పాటు పేరణి నృత్యం రావణ టోల్ స్టోరీ ఆఫ్ ది 11 హెడ్ బెంగళూరుకు చెందిన సూర్య ఎస్ రావు హెరిటేజ్ ఆఫ్ ఇండియా శ్రావ్య మానస ప్రదర్శనలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమం సందర్భంగా బలగం చిత్రంలోని నటులు పాల్గొననున్నారని తెలిపారు. ప్రజలు ఎక్కువ హాజరయ్యేందుకు రామప్ప దేవాలయానికి స్పెషల్ బస్సులు 18వ తేదీన ఉదయం నుండి హనుమకొండ, ములుగు నుండి కూడా ప్రత్యేక సర్వీసుల సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ విజయ భాస్కర్, ఆర్అండ్బి ఈఈ వెంక, డిసిఓ సర్దార్ సింగ్, డిడబ్ల్యూఓ ప్రేమలత, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, బిసి వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, తహసిల్దార్ మంజుల, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్**

**నవతెలంగాణ-ములుగు**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వైవి గణేష్, డిఆర్ఓ కే రమాదేవితో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (29) దరఖాస్తులు రాగా, అందులో (18) రెవెన్యూ శాఖకు, (3) 2 బిహెచ్ కే, (2) వివిధ రకాల పెన్షన్లు సమస్యలపై, (06) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో ప్రసూన రాణి, సిపిఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డివైఎస్ ఓ వెంకటరమణ చారి, డివిహెచ్ఓ విజయ భాస్కర్, డిసిఓ సర్దార్ సింగ్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డిడబ్ల్యూఓ ప్రేమలత, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఏటీడీఓ దేశి రామ్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-బచ్చన్నపేట**

మండలంలోని వీఎస్ఆర్ నగర్ గ్రామంలో గ్రామ బ్యాంకు మిత్ర కోనేటి వాణిశ్రీ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాసత్య సమావేశానికి ఏపీజీవీబీ బచ్చన్నపేట బ్రాంచ్ మేనేజర్ గురుప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ గ్రామస్తులందరూ ప్రతి ఒక్కరూ విధిగా బ్యాంకులో ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, గ్రాఫ్ లోన్స్ మహిళా సంఘం లోన్స్ పెండింగ్ లేకుండా కట్టుకున్నప్పుడే ప్రభుత్వం నుండి వచ్చే వచ్చే అన్ని పథకాలు వర్తిస్తాయన్నారు బ్యాంకు సంబంధించి ఎలాంటి సమాచారం కావాలన్నా వినియోగదారులు నేరుగా బ్యాంకులో సంప్రదించవచ్చు అన్నారు. గ్రామ స్థాయి వరకు బ్యాంకు సేవలు విస్తరించాలని మీ గ్రామంలో బ్యాంకు మిత్రను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీరు బ్యాంకు రాకుండానే మీ గ్రామంలో బ్యాంకు మిత్ర వద్ద డబ్బులు వేసుకోవడం, తీసుకోవడం ఇలాంటి లోన్లైన కట్టుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి, బ్యాంకు అకౌంటెంట్ అశోక్, గ్రామస్తులు అన్వర్, నరేష్, రాజు, అనసూయ, కృష్ణవేణి, అన్నపూర్ణ, లక్ష్మి మహిళా సంఘం సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనం

**నవతెలంగాణ-నర్మెట్ట**



ప్రభుత్వం ఈ నెల 28వ తారీని వరకు రెగ్యులరైజేషన్ పై సర్వీసుతో కూడిన జిఓ విడుదల చేయాలని, పంచాయతీ కార్యదర్శుల అన్నారు. సోమవారం నర్మెట్ట మండలంలోని కేఎస్ఆర్ గార్డెన్స్ నందు బచ్చన్నపేట, తరిగొప్పులకి నర్మెట్ట జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము ఈ నేల 28వ తారీని వరకు రెగ్యులరైజేషన్ పై సర్వీసుతో కూడిన జిఓ విడుదల చేయాలని, లేని పక్షంలో నిరవధిక సమ్మెకు సిద్ధమని ఏకగ్రీవంగా మూడు మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తీరహించడమైనది. అదే విధముగా ఓపీఎస్‌లను కూడా వెంటనే రెగ్యులరైజ్ చేసి జివోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వంశి, యాకూబ్ పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

**నవతెలంగాణ-మహబూబాబాద్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రూరల్ మండల కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు. సోమవారం మహబూబాబాద్ మండలం జంగిలిగొండ గ్రామ సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం గ్రామ నాయకులు గోల్కొండ మల్లయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో రామ్మూర్తి మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాలుగా రెండు పర్యాయాలుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశంలో 2022 నాటికి అందరికీ ఇండ్లు కట్టి ఇస్తామని ఇల్లు లేని భారతీయుడు లేకుండా చేస్తామని ప్రకటించి విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ ఆస్తులను సంపదను కాపాడాల్సిన ప్రభుత్వాలు అవినీతి అధికారులతో కుమ్మక్కై దళారులకు కార్పొరేట్లకు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించి విఫలమైందన్నారు. ఇళ్లస్థలం ఉన్నవారికి ఐదు లక్షలు ఇస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటన బుట్ట దాఖలు అయిందన్నారు పదేపదే ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని ఊదరగొడుతున్నారని అన్నారు. ప్రజలు సొంతింటి కల నెరవేర్చుకోవడానికి ప్రభుత్వం ఇవ్వక ప్రజల ఆశ నెరవేరక ఆవేదన పడుతున్నారని తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ హక్కులు అడుక్కుంటే రావాలని పోరాడి సాధించుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు హామీలకే పరిమితం అవుతుందని ప్రజల ఓట్లు వేయించుకొని హామీలను తుంగలో తొక్కారని అన్నారు. పోరాటాలతోనే హక్కులు చట్టాలు సాధించుకున్న చారిత్రక అనుభవాలని మర్చిపోవద్దని ఉద్యమించి హక్కులు సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి ఉప్పుల మల్లయ్య, ఓర్సు కుమార్, పులి వెంకటేశ్వర్లు, గుట్టయ్య, సాయిలు, వెంకటేష్ నరేష్ పాల్గొన్నారు.

## ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న**




**నవతెలంగాణ-మహబూబాబాద్**

ఐకెపి వివో ఎలా సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న కోరారు.తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఐకెపి వివోఏలు సమ్మె చేపట్టగా సోమవారం మానుకోటలో తహసిల్దార్ కార్యాలయం ముందు కృష్ణవేణి అధ్యక్షతన సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెను ఉద్దేశించి కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం ఇవ్వాలని కోరారు ఐకెపి వివోలను సర్ఫ్ ఉద్యోగస్తుల గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని10లక్షల సాధారణ భీమా ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సెల్ఫ్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా పత్తి నెల వేతనాలు వివో ఎలా వ్యక్తిగత ఖాతాలో చెల్లించాలని డిమాండ్ చేశారు. వివోఏలతో ఆన్లైన్ పనులు చేయించకూడదని వివోఏలపైన మహిళా సంఘాల ఒత్తిడి ఎక్కువగా ఉన్నందున ఎస్‌హెచ్‌జిలకు విఎల్ఆర్ అభ్యాసం డబ్బులు చెల్లించాలి అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలని లేనియెడల రాబోయే కాలంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పవన్, లలిత, రాజు, కవిత, శశికళ, ఉమా, తులసి, శిరీష, అక్బర్, వీరన్న, గోవర్ధన్, అనిత పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి వేధిక ప్రజావాణి : కలెక్టర్

**నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్**



ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రజా వాణి చక్కని వేదిక అని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన ప్రజల నుండి విన తులను స్వీకరించి ప్రజా వాణిని నిర్వహించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తన భర్త మరణించినందున తనకు ఆసరా ఫించన్‌ను మంజూరు చేయాలని చిల్పూరు మండలం చిన్న పెండ్యాల గ్రామానికి చెందిన చుక్క రమ ధరఖాస్తును అందజేశారు. తమ భూమికి సంబంధించిన రైతు బంధును అక్రమంగా మరో రైతు కాజేస్తున్నాడని, వెంటనే తగు చర్యలు తీసుకొని తమకు రైతు బంధు ఇప్పించాలని లింగాలఘణపురం మండలం నాగారం గ్రామానికి చెందిన 21 మంది బాధిత రైతులు అధికారులకు విన్నవించుకున్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా తాను చెప్పుల దుకాణం పెట్టుకున్నప్పటికీ నేటికి సబ్సిడీ రుణం మంజూరు కాలేదని, వెంటనే మంజూరు ఇప్పించాలని రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామానికి చెందిన తురుగొండ యాదగిరి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెం గ్రామానికి చెందిన యాదమ్మ వినతిపత్రం అందజేశారు. మండలంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షించాలని బచ్చన్నపేట మండలానికి చెందిన క్రాంతి అధికారులను కోరారు. జిల్లాలోని ఎరువుల దుకాణాల్లో విక్రయించే మందుల నాణ్యతపై ప్రచారం చేయడమే కాకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలంగాణ రైతు కూలి సంఘం ప్రతినిధులు అధికారులను కోరారు. మొత్తం 57 విజ్ఞప్తులు వచ్చినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు మధుమోహన్, కృష్ణవేణి, డిఆర్‌డిఎ పిడి రాం రెడ్డి, జెడ్పీ సిఇఓ వసంత, ఎన్పీడిసిఎల్ ఎస్సీ వేణు మాధవ్, జిల్లా వ్యవసాయా ధికారి వినోద్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారి ఇస్మాయిల్, డిసిఓ కిరణ్‌కుమార్, డిసిఎస్ఓ రోజారాణి, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, డిడబ్ల్యుఓ జయంతి, ఉద్యానవన శాఖ అధికారి లత, పరిశ్రమల శాఖ అధికారి రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్, ఎ.ఓ.మన్సూరలి, జనగామ తహశీల్దార్ రవీందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం



నాగారం గ్రామం నుండి పటేల్ గూడెం వరకు బిటి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం మండలంలోని నాగారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వచ్చి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, కాంట్రాక్టర్లతో మాట్లాడి వారం రోజులలో పనులను ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వీరితోపాటు బిఆర్ఎస్ నేతలు ఉన్నారు.



## మజ్జిగ కేంద్రంను ప్రారంభించిన కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



వేసవి కాలంను దృష్టిలో ఉంచుకుని వివిధ పనులపై ఐడిఓసికి వచ్చే ప్రజలకు సౌకర్యార్థం మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ శశాంక తెలిపారు. సోమవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన మజ్జిగ కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్‌లతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో మజ్జిగ ఎంతో మంచిదని ప్రజలు ఈ సౌకర్యంను వినియోగించుకోవాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్‌లు అభిలాష అభినవ్, డేవిడ్, జడ్పి సిఈఓ రమాదేవి, డిఆర్‌డిఏ పీడీ సన్యాసయ్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు దేశానికే ఆదర్శం : ఎంపీపీ

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దర్దేపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కూరి శ్రీనివాసరావు, ఆ గ్రామ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, కంటి వెలుగు కార్యక్రమం వైద్యాధికారి శరత్ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ నాగిరెడ్డి మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అంధత్వ నివారణ కోసం ప్రతి ఒక్కరి కళ్ళలో వెలుగులు చూడాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కంటి వెలుగు శిబిరంలో వైద్యులు అందుబాటులో ఉంటూ కంటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కంటి అద్దాలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీటీసీ మంద వీరలక్ష్మి సోమయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ తాడెం రవి, నాయకులు భూమ రంగయ్య, పీహెచ్ఎన్ లిల్లీ దబోరా, ఏఎన్ఎంలు గుగులోతు విజయ, వి.లత, పంచాయతీ కార్యదర్శి కెజయశ్రీ, పంచాయతీ సిబ్బంది,వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విద్యుత్ రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

### విద్యుత్ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ ఏడిఏ శ్రీధర్ రావు


నవతెలంగాణ-పాలకుర్తి

ఎస్సీ, ఎస్టీలు తమ ఇళ్లలో మీటర్ల ద్వారా కరెంటును వాడుకొని విద్యుత్ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ ఏడిఏ శ్రీధర్ రావు సూచించారు. సోమవారం మండలంలోని తొర్రూరులో గల దళిత వాడలో విద్యుత్తు వినియోగదారులకు మీటర్ల ద్వారా కరెంటు వాడకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు మీటర్ల ద్వారా కరెంటు వాడుకోవడంతో పాలకుర్తి సబ్ డివిజన్‌కు ప్రభుత్వం నుండి 33 లక్షల రాయితీ వచ్చిందని తెలిపారు. కొంతమంది ఎస్సీ, ఎస్టీలు మీటరు లేకుండానే నేరుగా విద్యుత్ను వాడుకుంటున్నారని, అక్రమంగా విద్యుత్తు వాడుకుంటే విజిలెన్స్ దాడుల్లో కేసులు నమోదు కావడం వల్ల వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు వెయ్యాబై చెల్లించి మీటరు బిగించుకోవాలని, మీటరు ద్వారా కరెంటు వాడుకున్నట్లయితే ప్రభుత్వం నుండి రాయితీ అధికంగా వస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 101 యూనిట్లు ఉచితంగా ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రణధీర్, సబ్ ఇంజనీర్లు రామకృష్ణ, నిఖిల్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్లు రామ్మూర్తి,రామాచారి,లైన్మెన్లు వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రజకుల హక్కుల కోసం పోరాడుదాం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ

నవతెలంగాణ-జనగామ



రజకుల హక్కుల కోసం పోరాడుదాం అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక పూసల భవన్లో రజకవృత్తిదారుల సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశంలో మైలారం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో రజకవృత్తిదారుల సంఘం రాష్ట్ర 3వ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ మూడవ రాష్ట్ర మహాసభ ఏప్రిల్ 29, 30 తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తారన్నారు.ఈ సభలకు తెలంగాణలో ఉన్న 33 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున రజక వృత్తిదారులు హాజరవుతారని తెలిపారు. రజక వృత్తిదారుల సంఘం ఏర్పడి 23 సంవత్సరాలు గడిచిందని ఎన్నో పోరాటాలు అనేక ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించడం జరిగింది. మూడవ రాష్ట్ర మహాసభ వీర నారి ఐలమ్మ ఉద్యమించిన గడ్డలో ఈ మహాసభలకు స్ఫూర్తినిస్తుందని తెలి పారు. ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేయనున్నట్టు వాటి సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు జరిపి రజకుల యొక్క హక్కుల కోసం పోరాడుతామన్నారు. ఇటీవల ప్రభుత్వం రజకులకు 250 యూనిట్ల ఉచిత కరెంటు, మోడ్రన్ దోబిగాట్లు, ఐలమ్మ జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనగామ జిల్లా రజక వృత్తిదారుల సంఘం కార్యదర్శి ఏదునూరి మదర్, జనగామ పట్టణ అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, రజక సంఘం టౌన్ నాయకులు ఉల్లెంగుల నర్సింగ్, జిల్లా సీనియర్ నాయకులు ఏదునూరు గట్టేశం, కోలిపాక నర్సింహ, మీన్నలపురం ఎల్లయ్య, యామాంకి శ్రీని వాస్, లోంక సాంబరాజు, దుర్గాప్రసాద్, ఐలయ్య, రెడ్డి రాజుల రమేష్, గండిపెల్లి దూదిగాని లింగయ్య, మరి కుక్కల సారయ్య, యాకయ్య, బొనగిరి యాకస్వామి, కనకయ్య, మేడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక అక్షయపాత్ర : ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక అక్షయ పాత్ర లెక్క ఏది అడిగితే అది ఇచ్చే విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కుతుందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. సోమవారం మండలంలోని నవాబుపేటలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి రూ.16.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబడిన నూతన గ్రామపంచాయతీ భవనంను ఎమ్మెల్యే డాక్టర్.తాటికొండ రాజయ్య రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ బూడిది జయ-రాజేశ్వర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడారు. అభివృద్ధి విషయంలో మన గణపురం నియోజకవర్గానికి వస్తే 67 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి కలిగి 8 ఫ్లైఓవర్ బ్రిడ్జిలు అంతేకాకుండా ధర్మసాగర్, గణపురం, గండిరామారం, చిటకోడూరు, ఉప్పుగల్లు, అశ్వారావుపల్లి నవాబుపేట రిజర్వాయర్లు లాంటి 8 రిజర్వాయర్లు కలిగిన నియోజకవర్గం అని తెలిపారు. అందులో అశ్వారావుపల్లి, చిటకోడూరు, నవాబుపేట రిజర్వాయర్‌లతో రానున్న రోజుల్లో లింగాలగణపురం మండలం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. ఇండ్లు లేకుండా ఉండి ఇండ్లు కట్టుకొనుటకు ఇంటి స్థలం ఉండి ఇందిరమ్మ ఇండ్లు రానివారికి ఈ గ్రామానికి గృహలక్ష్మి పథకం ద్వారా 50 ఇండ్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.కొత్తగా ఇవ్వబోయే ఇండ్లు కూడా మహిళల పేరిట మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్, జయరాజేశ్వర్,గణపతి, ఎంపిటిసిలు కృష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి, సిద్దులు, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి, శ్రీవారి, రాజు, విష్ణు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సంబంధిత శాఖల అధికారులు గ్రామప్రజలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుకు కృషి చేసిన వారికి కలెక్టర్ అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ కలెక్టరేట్ పార్క్ నిర్వహణ తీరుకు రాష్ట్రంలోనే ప్రథమ బహుమతి అందుకోవడం అభినందించ దగిన విషయమని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే అనంతరం అవార్డ్ గ్రహీతలైన ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, రోడ్లు భవనాల శాఖ అధికారి తానేశ్వర్, భూగర్భ జల శాఖ అధికారి సురేష్, జిల్లా అటవీశాఖ అధికారి తరపున ఫారెస్ట్ అభివృద్ధి అధికారి కృష్ణమాచారిలను కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు.గత శనివారం రాత్రి హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్లో జరిగిన ఉద్యానవన ఫెస్టివల్‌లో శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో జిల్లా మరిన్ని అవార్డ్‌లు సాధించాలని, అధికారులు ఆ రీతిలో కృషి చేయాలన్నారు. అవార్డుకు ఎంపికైన ఉదంతాన్ని కలెక్టర్ వివరిస్తూ మొక్కలు నాటడమే కాకుండా, అయా స్థలాల్లో ఉన్న మొక్కలను తొలగించకుండా అందంగా మలచుకోవడం, అన్ని రకాల మొక్కలు ఉండే విధంగా చూసుకోవడం, ఈ ఉద్యానవనంలో అతి తక్కువ నీటిని వినియోగించుకోవడం, నాటిన ప్రతి మొక్క అందంగా తీర్చి దిద్దడంతో అవార్డ్‌కు ఎంపికైనట్లు వివరించారు. పచ్చదనం పెంచడంతో కార్యాలయంకు వచ్చే ప్రజలు సేదతీరేందుకు పార్క్‌లాగా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయం చూపరులను ఆకట్టుకుంటున్నట్లు చెప్పారు. పార్క్ నిర్వహణ బాధ్యతను ఏజెన్సీ వినోద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం కలెక్టరేట్‌కు ఈ అవార్డ్ దక్కినట్లు తెలిపారు.



# గూడూరులో డబుల్ బెడ్ రూమ్‌లు స్వాధీనం

### అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూములు ఇవ్వాలి : సీపీఎం

### అక్రమ స్వాధీనం సరైంది కాదు వెంటనే ఖాళీ చేయాలి : తహసీల్దార్




నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకంలో ఇండ్ల నిర్మాణాలు పూర్తయి రెండు సంవత్సరాలు గడవడంతో మండలంలోని గూడూరులో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలు స్వాధీనం చేసుకున్నారు. అర్హులైన పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని గూడూరులో నిర్మించిన 70 ఇండ్లు రెండు సంవత్సరాల క్రితం పూర్తి కావడంతో లబ్ధిదారుల ఎంపికలో జాప్యం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న పేదలు రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తూ నిరాశకు గురయ్యారు. దరఖాస్తులు చేసుకున్న పేదలు గుడిసెల్లో ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దరఖాస్తులు చేసుకున్నప్పటికీ లబ్ధిదారులను ఎంపిక చేయకుండా కాలయాపన చేయడంతో పేదలు సోమవారం ఉదయం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఉన్న తాళాలు పగులగొట్టి స్వాధీనం చేసుకున్నారు. పేదలందరూ ముకుమ్మడిగా తాళాలు పగలగొట్టి ఇళ్లలోకి చొరబడడంతో స్థానిక ప్రజాప్రతినిధులు చూస్తూ నివ్వెర పోయారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే కాంట్రాక్టర్ ఇండ్లకు తాళాలు వేసుకున్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం రెండేళ్లుగా చూసినప్పటికీ ఎలాంటి అవకాశాలు లేకపోవడంతో పేదలందరూ ఇళ్లలోకి చొరబడి స్వాధీనం చేసుకోవడంతో మండలంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిన గ్రామాలలో చర్చనీయాంశంగా మారింది. ఇళ్లల్లోకి చొరబడిన పేదలు ఇండ్లు కేటాయించిన, కేటాయించకపోయినా ఖాళీ చేసేది లేదని స్పష్టం చేశారు. దరఖాస్తులు చేసుకొని ఇళ్లను స్వాధీనం చేసుకున్న పేదలకే ఇండ్లు కేటాయించాలని నిరుపేదలు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.

### గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇండ్లన్నీ అర్హులైన పేదలకే ఇవ్వాలి


### మాచర్ల సారయ్య, సీపీఎం మండల కార్యదర్శి



మండలంలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేదలకే ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తయినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్‌ల కోసం పేదలు దరఖాస్తులు చేసుకుని ఎదురుచూస్తున్నారు. నిర్మించిన ఇండ్లను పేదలకు పంచకుంటే గూడూరు తరహాలోనే మండలంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలే స్వాధీనం చేసుకుంటారు.

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలి

### తహసీల్దార్ భూక్య పాల్ సింగ్ నాయక్



మండలంలోని గూడూరులో పేదలు అక్రమంగా స్వాధీనం చేసుకున్న ఇండ్లను వెంటనే ఖాళీ చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తే చర్యలు తీసుకుంటాం. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న పేదల జాబితాను వారం రోజుల్లోగా పూర్తి చేస్తాం. ఖాళీ చేస్తేనే పేదలను గుర్తించి డబుల్ బెడ్రూం లో లబ్ధిదారులుగా ఎంపిక చేస్తాం. ప్రభుత్వం పంపిణీ కోసం ఎలాంటి ఆదేశాలు జారీ చేయనప్పటికీ గ్రామస్తులు తాళాలు పగులగొట్టి స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధం. ఇళ్లలోకి అక్రమంగా చొరబడిన పేదలు అధికారులకు సహకరించాలి.

# ఇండ్ల పట్టాల కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ



పట్టణంలో ఇల్లులేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐఆధ్వర్యంలో సోమవారం జనగామ కలెక్టరేట్ ఎదుట నిరుపేదలు ఆందోళన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో దీర్ఘకాలంగా వేలాది మంది నిరుపేదలు కిరాయిలకుంటూ తమ జీవనం గడుపుతున్నారని, అలాంటి వారి పక్షాన నిలిచిన సీపీఐ అనేకమార్లు ధర్నాలు, రాస్తారోకోలు, పికెటింగ్‌లు చేశామని, లబ్ధిదారుల దరఖాస్తులతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మార్వోలకు వ్యక్తిగత దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. జనగామలో పేదల కోసం సుమారు 35 ఎకరాల స్థలమును షామీర్ పేట శివారులో కొనుగోలు చేసి ఇప్పటికీ అందులో నుండి మొదటి విడత రెండో విడత కొందరికి మాత్రమే కానీ ఇంకా 600 డబ్బులు బెడ్ రూములు ఉన్న ఇప్పటివరకు వాటిని పూర్తి చేయకుండా లబ్ధిదారులకు అందించకుండా కాలయాపన చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మిగతా 16 ఎకరాల్లో ఖాళీ స్థలంలో ఇప్పటికే పట్టాలు ఇచ్చిన వారికి స్థలం అప్పగించి మిగతా భూమిలో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిల్లా నంబర్ రైల్వే ట్రాక్ పక్కన ఉన్న భూమిలో రిక్షా కార్మికులకు, హమాలీ కార్మికులకు, రైస్ మిల్ కార్మికులకు పట్టాలు ఇచ్చిన ఇంతవరకు వారికి భూమి అప్పగించకపోవడాన్ని సీపీఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, ప్రభుత్వం ఇలానే కాలయాపన చేస్తూ పోతే ఎక్కడ ప్రభుత్వ ఖాళీ స్థలం ఉన్న అక్కడికెళ్లి ప్రభుత్వ భూములు ఆక్రమిస్తామని, లేని వాళ్ళందరికీ గుడిసెలు వేయించి తీరుతామని రాజారెడ్డి హెచ్చరించారు. ఇండ్ల స్థలాల సమస్యలతో పేదల మధ్య ఎలాంటి సమస్యలు సృష్టించకూడదని, వారిని రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడవద్దని, అందరికీ వచ్చే విధంగా కలిసి పోరాటం చేస్తేనే సమస్య పరిష్కారం అవుతుందని రాజారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ జిల్లా నాయకులు ఆది సాయన్న, మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య, చింత కింది అరుణ, పాతూరి ప్రశాంత్, కేమిడి మల్లయ్య, మోటి శ్రీశైలం, చల్లోజు మల్లేశం, గుంటి కుమారస్వామి, పండుగ నిర్మల, గుగులోత్ సఖి, సీతారాం నాయక్, గోల్కొండ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ములుగు జిల్లా పంచాయతీకీ సతత్ వికాస్ పురస్కారం

### 3 కోట్ల నగదుతో పాటు పురస్కారం అందుకున్న ములుగు అధికార ప్రతినిధులు

నవతెలంగాణ-ములుగు



సోమవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తం పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ ఇటీవల ములుగు జిల్లా జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీల జాబితాలో రెండో స్థానంలో నిలిచిన సందర్భంలో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖా మాత్యులు గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా పురస్కారంతో పాటు3 కోట్ల నగదు పారితోషకం జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక సంస్థలతో కలిసి సోమవారం అందుకున్నారు. ఈ కార్యక్రమములో డిపిఓ వెంకయ్య, డిఎల్పిఓ దేవరాజ్‌లు కూడా పాల్గొన్నారు.

### అధికారులను అభినందించిన మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు జిల్లా పంచాయతీకి నానాజీ దేశముఖ్ సర్వోత్తం పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం దక్కడం పట్ల రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ సోమవారం హర్షం వ్యక్తంచేశారు. నానాజీ దేశ్ ముఖ్ సర్వోత్తమ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం కోసం దేశంలో మూడు జిల్లాలను ఎంపిక చేయగా అందులో ములుగు జిల్లాకు రెండో స్థానం దక్కిందని మంత్రి పేర్కొన్నారు. దేశంలోని 766 జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయతీలు జాతీయ పంచాయతీ అవార్డులో పాల్గొనగా వాటి ప్రదర్శన ఆధారంగా ములుగు జిల్లా జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీల జాబితాలో రెండో స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చేతుల మీదుగా పురస్కారంతో పాటు రూ.3 కోట్ల నగదు పారితోషకాన్ని జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్థానిక సంస్థలతో కలిసి అందుకోవడం హర్షణీయమన్నారు. భవిష్యత్‌లో మొదటి బహుమతి పొందే విధంగా కృషి చేయాలని అధికారుల్లో మంత్రి స్ఫూర్తి నింపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె ప్రగతి, మిషన్ భగీరథ ఫలితాలతోనే పంచాయతీలకు జాతీయ స్థాయి అవార్డులు వరించాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మరోసారి మంత్రి సత్యవతి రాథోడ్ ములుగుజిల్లా అధికారులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు చేస్తాం

### సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు



వివోఎలా సమస్యలను పరిష్కరించకుంటే పోరాటాలను ఉదతం చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు, సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, వివోఎల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు మండల వివోఏలు మా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కార్మిక సంఘాల నాయకులు సంఘీభావం తెలిపి మాట్లాడారు. మండలాలలోని ఐకెపి సర్ఫ్ కార్యాలయంలో వివిధ గ్రామాల్లో వివోఏలుగా కొన్ని ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీవోఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గ్రామాలలో మహిళా సంఘాల గ్రూపులను ఒకచోట వేదిక ఏర్పాటు చేసి వారి సమావేశాలు పెట్టి వారికి సంబంధిత రికార్డులను రాస్తూ తిరిగి గ్రూపు సభ్యులకు బ్యాంకుల ద్వారా మహిళాభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే లోన్లను ఇప్పిస్తూ ఏ సంఘం మహిళా సభ్యురాలు కట్టనియెడల వారికి సమావేశం నిర్వహించి రికవరీ చేయించేది కూడా వివోఏలపనే అన్నారు. వీరితోపాటు ప్రభుత్వం ఏమైనా సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే వాటి గ్రామంలో గడపగడపకు చేరేందుకు వీరు కూడా కృషి చేస్తున్నారని అలాంటప్పుడు ఇంత పని చేయించుకుంటున్నప్పటికీ ప్రభుత్వం వీరికి వేతనాన్ని 26 వేల రూపాయలు తక్షణమే అందించి వారిని సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి బీమా సౌకర్యం కల్పించి అర్హులైన వారిని పదోన్నతులుగా సీసీలుగా కల్పించే అవకాశం ప్రకటించాలన్నారు. వారి కుటుంబ సభ్యులను కాపాడి ప్రభుత్వ సహకరించాలని అన్నారు. లేనియెడల పోరాటాలను ఉధృతం చేసి అనేక రకాలుగా ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం ఎల్లయ్య. ఐకెపీ వీవోఏల సంఘం మండల గౌరవ అధ్యక్షులు బిర్రు యాకయ్య, మండల అధ్యక్షుడు హనుమంతు, సమ్మె కార్యక్రమం ఇన్చార్జి ఇందిరా, మంజుల, అశోక్ గౌడ్, శ్వేత, హైమవతి, కవిత, ఉష, ఉపేందర్, విజయ లక్ష్మి, వివిధ గ్రామాల సిఏలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ కె.శశాంక


నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలు గ్రీవెన్స్ దరఖాస్తులను అధికారులు ఆలస్యం చేయకుండా వారి సమస్యలకు పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసిలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌లు (స్థానిక సంస్థలు) అభిలాష అభినవ్, ఎం.డేవిడ్ (రెవెన్యూ)లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నర్సింహులపేట మండలం జయపురం గ్రామానికి చెందిన ముక్కెర పల్లికొండ స్వామి గత 12 సంవత్సరాల నుండి లేబర్ కార్డు రెన్యువల్ చేసుకుంటున్నానని, తన కూతురి మెటర్నిటీ క్లెయిమ్ కొరకు మీ సేవాలో దరఖాస్తు చేసుకుని చాలా రోజులవుతుందని నా దరఖాస్తును పరిశీలించి మెటర్నిటీ క్లెయిమ్ ఇపించగలరని కోరారు. డోర్నకల్ మండలానికి చెందిన డోర్నకల్ బంధం చెరువు ఆయకట్టు రైతులు డోర్నకల్ బంధం చెరువును కొందరు వ్యక్తులు అక్రమమంగా ఆక్రమించుకుని రైతులను వారి పొలాలకు వెళ్ళకుండా అడ్డుకుంటున్నాడని, పెద్ద చెరువు నుండి వచ్చే అలుగు నీళ్ళు మున్నేరు వాగులోకి పోకుండా మట్టి రాళ్ళు పోసినందువలన చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉన్నందున సర్వే జరిపి రైతులకు వారి వారి పొలాలకు పోవుటకు దారిని ఏర్పాటు చేసి హద్దురాళ్ళు పాతించి పంటలకు నష్టం వాటిల్లకుండా తగు న్యాయం చేయగలరని కోరారు.మహబూబాబాద్ పట్టణం ఇందిరా కాలనికి చెందిన లాల్ సింగ్ కాలనీ పనులకు ఖర్చు చేసిన బడ్జెట్ వివరాల కొరకు దరఖాస్తు చేసుకున్నారు. పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామానికి చెందిన పాకనాటి ఉపేందర్ రెడ్డి అదే గ్రామానికి చెందిన పాకనాటి సోమారెడ్డి ఎల్.పి.ఎస్ ద్వారా దళితులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి 3 ఎకరాల భూమి పంపిణీ విషయంలో సర్వే నెంబర్.231/ఏ/2 నందు గల 3 ఎకరాల 27 గుంటల విస్తీర్ణం గల భూమిని ప్రభుత్వానికి అమ్మి లబ్ది దారులను భూమి ఖాస్తుకు పోనివ్వకుండా అక్రమంగా వేరే ఇతర వ్యక్తులకు అమ్మి సొమ్ముచేసుకున్నాడని సర్వే చేపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన సఫియా సుల్తానా జి.ఓ.నెం.58,59 ద్వారా పట్టా భూమి కోసం డబ్బులు ఇదివరకే చెల్లించామని కానీ ఇప్పుడు భూమి లేదని అంటున్నారని పట్టా కాగితాలు ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.అనంతరం కలెక్టరేట్ ఉద్యానవన నిర్వహణ పని తీరుకు ప్రభుత్వం ద్వారా అత్యుత్తమ అవార్డు ఎంపికకు కృషి చేసిన అధికారులను పూలమొక్కను అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్‌లో (115) దరఖాస్తులను పరిష్కారం కొరకుసంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో నిలిచిన నెల్లుట్ల

### సర్పంచ్ దంపతుల శ్రమకు దక్కిన ప్రతిఫలం

నవతెలంగాణ-లింగాలఘనపురం



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2023 జాతీయ స్థాయి ఉత్తమ అవార్డు పురస్కారం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో నిలిచింది. గ్రామ సర్పంచిగా ఎన్నికై అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన శ్రమకు తగిన ప్రతిఫలం లభించడంతో సర్పంచి స్వరూపరాణి భూపాల్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డిల్లీలోని విజ్ఞాన భవన్‌లో జరిగిన కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సోమవారం జాతీయ ఉత్తమ అవార్డులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గ్రామాల సర్పంచ్ చిట్ల స్వరూపరాణిభూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిలు అందుకున్నారు. కేంద్రం ప్రకటించిన మొత్తం46 అవార్డుల్లో 13 అవార్డులు గెలుచుకున్న తెలంగాణ రాష్టం 9 కేటగిరిలలో అవార్డుల ఎంపిక జరగగా, 8 కేటగిరీలలో అవార్డులు సాధించడం జరిగింది. భారత రాష్ట్రపతి ఇచ్చిన తేనీటి విందులో కేంద్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి కపిల్ మోరేశ్వర్ పాటిల్, కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సునీల్ కుమార్, ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్రానికి చెందిన జాతీయ అవార్డు గ్రహీతలు, అధికారులు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-బయ్యారం



విద్యుత్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం 17 నుంచి విద్యుత్ శాఖ ఉద్యోగులు సమ్మెకు పిలుపు నిచ్చారని ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా దోబూచులాడుతున్నదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీ క్రిష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కంబాలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ఉద్యోగుల సమ్మెకు సంఘీభావంగా ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తమకు నాలుగు సంవత్సరాలకు ఒకసారి రావలసిన పిఆర్సి వేతన సవరణ రావటం లేదని, సంవత్సరం నుండి ప్రభుత్వానికి విద్యుత్తు సంస్థ యాజమాన్యానికి జీతాలు ఇవ్వమని ఎన్ని అర్జీలు పెట్టుకున్నా గాని వాళ్లకి జీతాలు ఇచ్చి ఆదుకోవటం లేదని అన్నారు. అరకొర వేతనాలతో కిందిస్థాయి కార్మికులు కనీస వేతనాలు కూడా లేకుండా పనిచేస్తున్నారన్నారు. వీరి పరిస్థితి దయనీయంగా ఉన్నదని, సబ్ స్టేషన్ ఆర్టిజెన్లకు 2022 పిఆర్‌సిలో అన్యాయం జరిగింది కావున వీరికి తగు న్యాయం జరగాలన్నారు. విద్యుత్ శాఖలో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా కొద్దిమందిని ఉద్యోగంలో పెట్టుకొని బారమంతా వారిపైనే వేస్తున్నారని, అందువల్ల రాష్ట్రంలో కరెంటు వినియోగదారులకు సరిపడ సిబ్బంది లేని కారణంగా సకాలంలో కరెంటు సౌకర్యం అందించలేకపోతున్నారని దీనితో రైతాంగం, చేతివృత్తుల వారు, చిరు వ్యాపారులు మొత్తంగా రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల పాలు అవుతున్నారన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యుత్తు సంస్థ యాజమాన్యం స్పందించి కరెంటు ఉద్యోగులకి వెంటనే జీతాలు చెల్లించి సమ్మెను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. కరెంటు ఉద్యోగస్తులకు వెంటనే జీతాలు ఇవ్వాలని, విద్యుత్ శాఖలో సరిపడ సంఖ్యను పెంచాలని ప్రస్తుతం ఉన్న వారిని పర్మినెంట్ చేయాలని ప్రస్తుతం పనిలో ఉన్న వారికి పని భారం తగ్గించాలని విద్యుత్తు యాజమాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా మన్నారు. నిత్యం కరెంటు కోతలతో ఇబ్బంది పడుతుండగా ఇప్పుడు ఉద్యోగుల సమ్మెతో కోతలు మరింత ఎక్కువయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ఏజెన్సీ కార్యదర్శి సనప పొమ్మయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం మండల ఉపాధ్యక్షులు మేకపోతుల నాగేశ్వర రావు, పూనెం లింగన్న, సూరబాక రాంబాబు, పాయం సమ్మయ్య, తొగర కొమరయ్య, చింత కృష్ణ, గలిగి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కొత్తగూడ



ఈనెల 25, 26, 27 తేదీలలో ఆలేరులో జరిగే అఖిల భారత రైతుకుల సంఘం ఏఐకేఎంఎస్ రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మన్న పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో మండల అధ్యక్షులు బూర్క బుచ్చి రాములు అధ్యక్షతన అఖిల భారత రైతుకూలీ సంఘం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమీకత వ్యవసాయం పేరుతో చిన్న సన్నకారు రైతులను, వారి భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రైతాంగం పండించిన పంటలకు మద్దతు ధర నిర్ణయించే అధికారం రైతులకే ఉండాలన్నారు.కేంద్ర ప్రభుత్వం చాపకింద నీరులా మూడు రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి కోరుకుంటున్నదని విమర్శించారు. కనుక రైతులు సంఘటితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఆలేరులో జరిగే మహాసభల్లో గత ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి మహాసభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్, గజ్జి సోమన్న, జిట్టబోయిన రామచంద్రు, సిద్ధబోయిన జీవన్, పిట్టల దేవేందర్, మద్దెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన పేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లు, 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాధి ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ పాలనలో ముస్లిం సోదరుల జీవితాల్లో అనేక మార్పులు వచ్చాయని, కేసముద్రం మండలంలో గత ఎన్నికల్లో ప్రతి ముస్లిం సోదరి సోదరీమణుల ఓట్లు వేసి గెలిపించారని, అదే నమ్మకాన్ని ఇప్పటి వరకు నిలుపుకున్న ఎన్నో దర్గాలు మజీదులకు మన నియోజకవర్గంలో నిధులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఒలం చంద్రమోహన్, జడ్పీటీసీ శ్రీనాథ్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు నజీర్ అహ్మద్, కమాటం శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, భారాస నాయకులు, ముస్లిం మత పెద్దలు, అధికారులు తదితరులు ఉన్నారు.

## టాటా మ్యాజిక్ ఢీ కొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం



టాటా మ్యాజిక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తపేట కరెంట్ ఆఫీస్ దగ్గర కాచనపల్లి గ్రామానికి చెందిన ఊకే సందీప్(20) అనే వ్యక్తి ద్విచక్ర వాహనం పై పెట్రోల్ బంక్ వైపు వెళ్తుండగా ఇల్లందు వైపు నుండి వస్తున్న టాటా మ్యాజిక్ వాహనం ఢీ కొనడంతో తక్షణమే మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్‌కి తీసుకెళ్లి చికిత్స అందుతున్న క్రమంలో చనిపోవడం జరిగిందని తెలిపారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



నవతెలంగాణ

5 వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి

మంగళవారం 18 ఏప్రిల్ 2023






## ముస్లీంలకు రంజాన్ కానుకలు పంపిణీ



**నవతెలంగాణ-నల్లబెల్లి**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లీంలకు ప్రభుత్వం సరఫరా చేసిన కానుకలను సోమవారం జెడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఓడుగుల సునీతలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పేద ముస్లిం కుటుంబాలకు కానుకలు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దూలం మంజుల, వైస్ ఎంపీపీ గంగ శ్రీలత శ్రీనివాస్ గుప్త, సర్పంచ్ నానెబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



**నవతెలంగాణ-కాజీపేట**

గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ స్వగృహంలో నిట్‌రిటైర్డ్ ప్రొఫెసర్ కే.సుబ్బారావు, ఎన్ఆర్ఐ పోలిశెట్టి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 15 మంది వితంతు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో మొదటగా 15మంది వితంతు నిరుపేద కుటుంబాలకు వస్తువులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం వేణు యాదవ్, దండిగం సతీష్ కుమార్, మహిళా అధ్యక్షులు నీలం రజిని, అనిల్ కుమార్, తిరుపతి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శ

**నవతెలంగాణ-ఆత్మకూర్**

ఆత్మకూరు మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో నలు గురు మృతి చెందిగా అట్టి కుటుంబ సభ్యులను సోమవారం సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. అనంతరం పర్వతగిరి రాజు మాట్లాడుతూ ప్రజలే నా ఊపిరిగా భావించి వారికి సేవ చేయడమే నా జీవిత లక్ష్యంగా పెట్టుకున్నానని అన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. రాజు వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బయ్య రాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, పాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి,యూత్ మండల ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్,నాయకులు అలువాల రవి తదితరులు ఉన్నారు.

## గీత కార్మికుడికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**నవతెలంగాణ-పర్వతగిరి**

మండల కేంద్రానికి చెందిన కల్లు గీత కార్మికుడు కొక్కెర సాయిలు గత నాలుగు రోజుల క్రితం తాడే చెట్టుపై నుండి జారిపడి గాయాలతో బాధపడుతున్న క్రమంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ సాయిలు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిలు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రభుత్వం తక్షణమే మెడికల్ సాయంగా లక్ష రూపాయలు మంజూరు చేయాలని శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, పార్టీ అధ్యక్షులు కూసం రామ్ చందర్, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు సురేందర్ రావు, బీసీ నాయకులు సిరికొండ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విజేతలకు బహుమతుల ప్రధానం

**నవతెలంగాణ-నల్లబెల్లి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గత నెలలో మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ ప్రాంగణంలో నిర్వహించిన మహిళ క్రీడోత్సవాలలో గెలుపొందిన జట్లకు, ఆటల్లో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి ప్రధానం నేడు (మంగళవారం) మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్లో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందివ్వడం జరుగుతుందని, క్రీడోత్సవాలలో పాల్గొన్న ప్రతి మహిళ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వచ్ఛబారత్ ఆటో డ్రైవర్లకు పని భద్రత కల్పించాలి



**నవతెలంగాణ-వరంగల్**

స్వేచ్ఛ భారత్ ఆటో డ్రైవర్లకు పని భద్రత కల్పించాలనీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బల్దియా స్వచ్ఛ ఆటో ఓనర్,డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు ఎలెందర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న 162 స్వచ్ఛభారత్ ఆటోడ్రైవర్లను గత ఐదు ఏళ్ల నుండి విధి నిర్వహణకుకరోనా కష్టకాలంలో సైతం ఆటంకం లేకుండా గత నాలుగు నెలల నుండి మాకు మునిసిపాలిటీ జీతాలు ఇవ్వకున్నా కూడా అష్టకష్టాలు పడి పని చేస్తున్నామన్నారు. మా బండ్లు అగ్రిమెంట్ అయిపోయిన తర్వాత మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం మమ్ముల్ని చేత్త బండ్లను జిడబ్ల్యుఎంసీ విలీనం చేసుకునే మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని మాట ఇచ్చారన్నారు. కానీ నేటి ఆ మాటను తుంగలో తొక్కి మాతో ఎట్టిచాకిరి చేయించుకుంటున్నారు. ఇకనైనా మాకు గత నాలుగు నెలల జీతం, మాకు ఉద్యోగ భద్రత వెంటనే ఇవ్వాలని లేని పక్షాన చేయబోయే ఆందోళనకు మున్సిపా లిటీ బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులుఎల్లెందర్, దేవేందర్, రవీందర్, సురేందర్, అరుణ్,కిషోర్ ప్రవీణ్,సాంబరాజు సదానందం పాల్గొన్నారు.

## ఆలయ పునరుద్దరణకు ఎకరం భూమి విరాళం



**నవతెలంగాణ-ఆత్మకూర్ (గీసుగొండ)**

మండలములోని మచ్చాపూర్ గ్రామ శివాలయ సహిత అభయాంజనేయస్వామి ఆలయములో నవగ్రహా, సంతానసాగేంద్ర స్వామి, సుబ్రమణేశ్వర స్వామి,లక్ష్మి గణపతి విగ్రహాల ప్రతిష్టాపనకు గుడి ఇరుకుగా ఉండటంతో స్థానిక సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్ ,గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు గుడి పక్కన ఉన్న స్థల యజమానులు రిటైర్డ్ డిఎస్పీ నరిశెట్టి యాదగిరి, మాజీ సర్పంచ్ నరిశెట్టి నరేందర్, అడిషినల్ ఎస్పీ నరిశెట్టి మహేందర్ లు వారి తల్లిదండ్రులు నరిశెట్టి నర్సయ్య అంతమ్మ స్మారకార్థం గుడికి ఎకరం భూమిని విరాళంగా సోమవారం అందచేశారు.ఈ సందర్భంగా భూ యజమాని మాజీ సర్పంచ్ నరిశెట్టి నరేందర్ ను గ్రామస్థులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బోడకుంట్ల ప్రకాష్,ఆలయ పురోహితులు ధూపం మఠం రాజు మాట్లాడుతూ పునరుద్దరణ పనులు ప్రారంభించి వచ్చేనెల మెదటి వారంలో విగ్రహాల ప్రతిష్టాపన చేపడుతామన్నారు. శివ లింగము, ఆంజనేయ విగ్రహం ఓకే గర్భగుడిలో ఉండటం చాల అరుదుగా ఉంటాయని మచ్చాపూర్ ఆలయంచాలాఅరుదైన మహిమానిత్యం గల ఆలయం అని తెలిపారు. పలువురు గ్రామస్థులు విరాళాలు అందచేశారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ అప్పని కరుణాకర్, తిప్పని శ్రీశైలం,నారాయణ, రవి కుమార్, శ్రీనివాస్, యాకయ్య, సారంగపాణి, సాంబయ్య,రాములు,నారాయణ,ప్రవీణ్, భాస్కర్, సురేష్, అరుణ్, శ్రీకాంత్, రాజన్ బాబు,రాజు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గడ్డివాము దగ్ధం



**నవతెలంగాణ-వేలేరు**

వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామానికి చెందిన రైతులు జక్కుల రాజు, తెల రవి కి సంబంధించిన గడ్డి వాము, మొక్క జొన్న, వ్యవసాయ మోటార్ పైపులు విద్యుత్ ఘాతంతో దగ్ధమైన సంఘటన సోమవారం జరిగింది. రైతుల వ్యవసాయ బావి వద్ద విద్యుత్ వైర్లునాలుగు అడుగుల ఎత్తులో ఉన్నాయని ఒక మనిషి ముట్టుకుంటే అందే విధంగా వైర్లు ఉన్నాయన్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పినా గాని వైర్లు లూస్ ఉన్న దగ్గర కరెంటు పోల్స్ వెయ్యమని చెప్పిన విద్యుత్ అధికారులు వేస్తలేరని నిర్లక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. సదరు రైతుల మాటలు పెడచెవి పెట్టిన విద్యుత్ అధికారులు, ఒకవేళ ప్రాణ నాష్టం జరిగితే దానికి ఎవరు బాధ్యులని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా లూస్ కనెక్షన్ ఉన్న చోటాకరెంటుస్తంభాలు పాతిరైతుల ప్రాణాలు కాపాడాలని రైతులు వాపోయారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**నవతెలంగాణ-వరంగల్**

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రీవెన్స్ సెల్లో ఏసీ ని కలిసి సిఐటియు, టిఎంఆర్పిఎస్ మున్సిపల్ యూనియన్ల ఆధ్వర్యంలో మిమ్మల్ని ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య, టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, సిఐటియు వరంగల్ జిల్లా కోశాధికారి సింగారపు బాబు, జిల్లా కార్యదర్శిజన్ను ప్రకాష్, సిఐటియు మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బరుపట్ల మహేష్ హాజరైనారు.ఈ సందర్భంగా టి ఉప్పలయ్య, బొట్ల బిక్షపతి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రమాదంలో చనిపోయిన వెంటనే తన కుటుంబం లోని ఎవరికైనా ఉద్యోగం ఇవ్వాలని, నష్ట పరిహారాలు నెల రోజుల్లోనే ఇవ్వాలని, 452 మంది కార్మికులకు మార్చి నెల వేతనాలు వెంటనే ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ వారిఖాతాలలో జమ చేయాలని, కార్మికులందరికీ చీపుర్లు, చెప్పులు, సబ్బులు నూనెలు, యూనిఫామ్ లు టైం ప్రకారం ఇవ్వాలని, డిప్టేషన్ జవాన్ అందరికీ పెట్రోల్ కూపన్లు ఇవ్వాలని, కార్మికులందరికీ ఎల్ఐసి డూప్లికేట్ బాండ్స్ ఇవ్వాలని, స్వచ్ఛ ఆటో కార్మికులకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, ఈ సమస్యలన్నీ కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేనట్లయితే కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ ముందు ధర్నాలు రిలే దీక్షలు నిర్వహిస్తమని హెచ్చరించారు.

# క్రీడాకారులకు అండగా ఉంటా : చీఫ్‌విప్ దాస్యం



**నవతెలంగాణ-హనుమకొండ**

జిల్లాలో కష్టపడి క్రీడల్లో ఉన్నత స్థానం సంపాదిస్తున్నారు క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం చెందిన గుబల పవన్ అనే క్రికెట్ క్రీడాకారుడు రంజీ ప్రాబ్లమ్స్ జట్టులో స్థానం సాధించి రంజీ జట్టులో సానం కొరకు హైదరాబద్ క్రికెట్ అకాడమీ కి వెళ్తున్న సందర్భంగా అతనిని సన్మానించి రూ.21వేల నగదు సహాయాన్ని దాస్యం వినయ్ భాస్కర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రీడలకు మరియు క్రీడాకారులకు పెద్ద పీట వేస్తుందని అన్నారు తెలంగాణను క్రీడలకు హబ్ గా నిలిపేందుకు కెసిఆర్ గారు నిరంతరం కషి చేస్తున్నారని తెలిపారు క్రీడలలో రాణించు వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు బిఆర్ఎస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే వొడితెల



**నవతెలంగాణ-వేలేరు**

అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి వారు అభివద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం వేలేరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, మన ఊరు - మన బడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌళిక వసతుల అభివృద్ధిలో పూర్తయిన పనులను, రెండవ విడత కంటి వెలుగును ప్రారంభించారు. అభివద్ధి పరచిన పాఠశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వసతుల పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేసారు.ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స మావేశంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సంపూర్ణ అందత్వ నిర్మూలన కోసం సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామస్థులందరికి కంటి పరీక్షలు, ఉచితంగా అద్దాలు, మందులు అందజేస్తారని తెలిపారు. మన ఊరు-మన బడి ఒక అద్భుత పథకమని దీని ద్వారా పాఠశాలలు బాగుపడి నిరుపేద విద్యార్థులకు పాఠశాల ఆవరణలో ఆంగ్ల మీడియం అందుబా టులోకి రానుం దని తెలిపారు. ఎర్రబెల్లి గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.16.52 లక్షలతో కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు సకల సదుపాయాల కల్పనకు పూర్తయిన పనులను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. మన ఊరు-మన బడితో ప్రభుత్వ బడుల రూపురేఖలు మారతాయన్నారు. ఎర్రబెల్లిగ్రామస్తురాలు కె.మౌనికకు రూ.14 వేల రూపాయల సిఎం రిలీఫ్ ఫండు చెక్ అందజేశారు. కొంతమంది ప్రజలు ఎర్రబెల్లి గ్రామాన్ని పూర్వపు భీమదేవరపల్లి మండలంలో కలపాలని, గ్రామానికి బస్ సౌకర్యంతోపాటు మండల కేంద్రం వేలేరును కలిపే మార్గాలలో బిటి రోడ్డు నిర్మించాలన్నారు. ఇదివరకటిలాగా పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని ఎమ్మెల్యేని కోరారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, ఎంపీపీలు కేశిరెడ్డి సమ్మిరెడ్డి, జక్కుల అనిత, సర్పంచ్ గూడ కవిత రాజ్ కుమార్, ఎంపీడీఓ జవహర్ రెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వరరావు, మండల నోడల్ ఆఫీసర్ మహేష్‌నాయక్, ఎస్ఎంసీ చైర్మన్ వి.స్వాతి, ప్రధానోపాధ్యాయులు గణపతినాయక్, మన ఊరు మన బడి జిల్లా కో ఆర్డినేటర్, సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలక వర్గం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు, బీడు, బంజారా భూములకు పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్సే : దొంతి



**నవతెలంగాణ-నల్లబెల్లి**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పోడు, బీడు, బంజారా భూములకు పట్టాలు ఇచ్చారని ఇకపై ఇచ్చేది కాంగ్రెస్, గిరిజనులకు ఆరు శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లి, గోవిందాపూర్, ఎర్రచెరువుతండా, వేదనగర్, శంషాబాద్, గ్రామాలలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాత్ సే హాత్ జోడు యాత్రను ప్రారంభించి కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్రంలో, దేశంలో అరాచక పాలన కొనసాగుతుందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, ఉద్యోగాలు రాని వారికి నిరుద్యోగ భతి, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, రైతులకు పంట రుణమాఫీ వస్తాయని తెలంగాణ ప్రజలు ఎంతో ఆశపడ్డారు కానీ ఇప్పటివరకు రాలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తాము అని, మూడెకరాల భూమి ఇస్తామని ఆశ సూపి ప్రజలకు మొండి చెయ్యి చూపించారని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా ఈ దగా కోరు పాలకుల మాటలు నమ్మి మోసపోకుండా ఏ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలు బాగుంటారో అనేది తెలుసుకొని నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

తెలంగాణ ప్రజలు బాగుండాలని సోనియమ్మ మూడు కోట్ల ప్రజల ఆశను నెరవేర్చింది అందుకుగాను కతజ్ఞతగా మనం ఈసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి సోనియమ్మకు బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 19న హన్మకొండ జర్నలిస్టుల సంతకాల సేకరణ

### టీడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు టీవీ.రాజుగౌడ్



**నవతెలంగాణ-హన్మకొండ**

ఇళ్ల స్థలాల సాధన కోసం ఈనెల 19న ఉదయం 10:30 గంటలకు వరంగల్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టుల సంతకాల సేకరణ జరుగుతుందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు టివి.రాజు గౌడ్ తెలిపారు. ఈనెల 13న జరిగిన టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.దయాసాగర్, జిల్లా ఇంచార్జ్ ఇ.చంద్రశేఖర్, ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. కావున జిల్లాలోని జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, నియోజకవర్గాల కమిటీ సభ్యులు, ఫెడరేషన్ సభ్యులు తోటి జర్నలిస్టులను తీసుకొని సంతకాల సేకరణ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఎస్సార్ కాలేజీ బస్సుల కాలుష్యం నుండి కాపాడండి

### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన పౌర స్పందన వేదిక

**నవతెలంగాణ-సుబేదారి**

సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో హన్మకొండలోని పద్మాక్షికాలనీ వాసుల ఆవాసాలను ఎస్సార్ కాలేజీ బస్సులు ఎత్తిపోసే దుమ్ము,ధూళి కాలుష్యం నుండి కాపాడాలనీ విజ్ఞప్తి చేస్తూ పౌర స్పందన వేదిక పక్షాన వినతి పత్రం సమర్పించటం జరిగిందని పౌర స్పందన వేదిక ప్రధాన కార్యదర్శి నల్లెల్ల రాజయ్య తెలిపారు.స్పందించిన జిల్లా కలెక్టర్ తగిన చర్యల నిమిత్తం జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కు ఫార్వర్డ్ చేస్తామన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కరేటి శంకర్ రావు, ఉపాధ్యక్షులు గోనెల దేవేందర్ పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

### డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ ప్రకాష్

**నవతెలంగాణ-నర్సంపేట**

గర్భస్థ లింగ నిర్ధారణ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వరంగల్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ పి.ప్రకాష్ అన్నారు. సోమవారం పట్టణంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రకాష్ నర్సంపేట సిబ్బంది కలిసి వేద, పావని ,మమత, మల్లిక ఆసుపత్రి లను తనిఖీ చేశారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల చట్ట ప్రకారము ప్రతి స్కానింగ్ సెంటర్ నిర్వహిం చాలన్నారు. పీసీపీఎన్డీటీ యాక్ట్ కు వ్యతిరేకంగా భృణహత్యలు చేసిన, అనవసరమైన అబార్షన్లు చేసిన, అవసరం లేని సిజేరియన్ ఆపరేషన్ చేసిన వారిపైన చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఆసుపత్రి లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయకుండా గర్భిణీ స్త్రీకి, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి సమాజంలోని ఆడ,మగ అనే భేదం లేకుండా చూడాలని అవగాహన కల్పించాలన్నారు. అనవసరమైన సిజేరియన్ ఆపరేషన్ చేయకుండా సాధారణ ప్రసవాలు చేసి ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి గర్భిణీ వివరాలు రిజిస్టర్లో పేర్కొనాలన్నారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, ఆరోగ్య విద్యా బోధకురాలు మార్త పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నవతెలంగాణ-సుబేదారి**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంభందిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర, డీఆర్డీఏ పీడి శ్రీనివాస్ లు ఇట్టి దరఖాస్తులను తీసుకొని, వీటి పై స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి లో మొత్తం 75 దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. కార్యక్రమం లో జిల్లా అధికారులు సాంబశివరావు, జగదీశ్వర్, మేన శ్రీను, మాధవి లత, సభిత, నిర్మల, వసంతలక్ష్మీ, సురేఖ, శ్రీనివాస్, నర్సిరెడ్డి, కిరణ్ ప్రకాష్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమం అనంతరం దళితరత్న అవార్డు గ్రహీత ప్రవీణ్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రోజున హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితరత్న అవార్డును అక్కడి ఎమ్మెల్సీ ఎమ్మెస్ ప్రభాకర్ ,ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ జాతీయ అధ్యక్షులు ఎస్ రాజు ఉస్తాద్, ప్రముఖ అంబేద్కరైట్ జేబీ రాజు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ నేపథ్యంలో దళితరత్న అవార్డు పొందిన సౌరం ప్రవీణ్ కుమార్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ , అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డిఓ ఎం.వాసుచంద్ర, డిఆర్డిఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్, ఎస్‌సిడిఓ నిర్మల, జిల్లా సంక్షేమ అధికారి ఎం సబిత, జిల్లా పంచాయతీ అధికారి వి.జగదీశ్వర్ తదితరులు అభినందించారు.సామాజిక రుగ్మతలపై, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా, రచనల ద్వారా సమాజాన్ని మేలుకొల్పాలని ఈ సందర్భంగా సూచించారు.

## ప్రజావాణికి 68 ఫిర్యాదులు



**నవతెలంగాణ-వరంగల్**

బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం ప్రజావాణి కార్య క్రమంలో బల్దియా కు చెందిన వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు ప్రజల నుండి వినతులు స్వీకరించారు.నేటి ప్రజావాణిలో మొత్తం వివిధ విభాగాలకు చెందిన 68 ఫిర్యాదులు అందాయి. విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ విభాగము 35 , పన్నుల విభాగం 12 ,ఇంజనీరింగ్ విభాగం 12, పబ్లిక్ హెల్త్ ,శానిటేషన్ 4, వాటర్ సప్లయ్ 5 ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్,డిప్యూటీ కమిషనర్లు అనిసుర్ రషీద్ , జోనా, శ్రీనివాస్ రెడ్డి,ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీ హెచ్ ఓ.శ్రీనివాస రావు, సెక్రటరీ విజయ లక్ష్మి, బయలజీస్ట్ మాధవ రెడ్డి, సీ పీ.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-శాయంపేట**

గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ అన్నారు. మండల కేంద్రంలో నల్లకుంట చెరువులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పూడికతీత పనులను సోమవారం స్థానిక ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాల బారినపడకుండా, గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. పని ప్రదేశాలలో తాగు నీరు అందుబాటులో ఉంచాలని, నీడ వసతి, ప్రథమ చికిత్స మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఫీల్డ్ అసిస్టెంట్ రేణికుంట్ల సదయ్య కు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ దైనంపల్లి వసంత, సీనియర్ మేటు పాపయ్య, మారపల్లి ప్రభాకర్, కూలీలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి దాతల చేయూత



**నవతెలంగాణ-శాయంపేట**

అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబానికి దాతలు అండగా నిలబడి చేయూతనిచ్చారు. 70 వేల నగదు సహాయం అందించి తమ దాతత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే హుజురాబాద్ కు చెందిన కొయ్యాడ నాగరాజు బతుకుదెరువు కోసం మండలంలోని పెద్దకోడపాక గ్రామంలో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడు. కరోనా నేపథ్యంలో ఆర్థిక కష్టాలతోపాటు, అనారోగ్య సమస్యలు అతన్ని వెంటాడాయి. ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేయించుకునే స్తోమత లేక పురుగుల మందు సేవించి ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి మరణంతో భార్య రాజేశ్వరి, కుమారులు శివ, నరేష్ ల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు అమ్మ అశోక్ సోషల్ మీడియా వేదికగా దాతలు సహకరించాలని వేడుకున్నారు. నాగరాజు కుటుంబపరిస్థితిని గుర్తించి ఆటోడ్రైవర్లు, గ్రామస్తులు, దాతలు ముందుకు రాగా రూ.70 వేలు నగదు జమకాగా రూ.60 వేలు పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను, రూ.10వేల నగదును కుటుంబ అవసరాల నిమిత్తం సోమవారం భార్య రాజేశ్వరికి సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, ఎంపీటీసీలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, మాచర్ల మంగమ్మ రవి, తెలంగాణ జాగతి రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్, అయిలి విజయ్, ఆటో డ్రైవర్ల సమక్షంలో అందజేశారు. తమ కుటుంబ పరిస్థితిని గమనించి బియ్యము, ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికి రాజేశ్వరి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-శాయంపేట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను 18 ఏళ్ల పైబడిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో సోమవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరంలో 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికి నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బత్తిని రజని సత్యనారాయణ, ఉప సర్పంచ్ సురేష్, కార్యదర్శి నాగశ్రీ, వార్డు సభ్యులు కరుణాకర్, సురేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గుర్రం రామచంద్రం, కోఆప్షన్ సభ్యులు గుర్రం అశోక్, ఎఫ్ ఏ రవీందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**కాశిబుగ్గ :** సీఎం కేసీఆర్ ముందు చూపుతోనే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని బిఆర్ఎస్ ఎస్సార్ నగర్ శాఖ అధ్యక్షుడు పసులాది మల్లయ్య అన్నారు. సోమవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్ లో కీర్తి నగర్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక కంటి వెలుగు కార్యక్రమం దేశంలో మరెక్కడ లేదని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వర్షిక కల్పన, డివో దివ్య, ఏఎన్ఎం శైలజ, కరుణ దేవి సూపర్వైజర్ శ్రీనివాస్ ఆశ వర్కర్లు ఉమా, నాయకులు కేతిరి రాజశేఖర్, అమర్‌రాజ్ కుమార్, పుట్ట రాజేందర్, రాపర్తి సతీష్, కేతిరి సమ్మక్క, నేరెళ్ల సరోజన, అంబాల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## 23 నుండి శివ మార్కండేయ కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**నవతెలంగాణ-శాయంపేట**

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శివ మార్కండేయ ఆలయ సముదాయాలలో ఈనెల 23 నుండి దశమ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ మేరకు సోమవారం దశమ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, ఆలయ అర్చకులు మార్త రాజకుమార్, గ్రామస్తులు బాసాని లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, బాసాని నాగభూషణం, బాల్నే తిలక్ బాబు, మంత్రి రమేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు జీఎస్ఆర్ పరామర్శ

**నవతెలంగాణ-శాయంపేట**

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన పారానందుల లచ్చమ్మ, వైద్యుల రాజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు ఎండి వలి హైదర్, వెంకట్, రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మారపల్లి కట్టయ్య పాల్గొన్నారు.

## లస్సీ బార్ ప్రారంభించిన కార్పొరేటర్ అభినవ్ భాస్కర్



**నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా**

హనుమకొండ నగరంలోని నయీమ్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లస్సి బారును 60 డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లస్సి బార్ ప్రొప్రైటర్ అల్లం కష్ణ మాట్లాడుతూ తమ షాపులో ఐస్ క్రీమ్, ఫ్రూట్ సలాడ్స్ , బాదం స్కాచ్, వెన్నెల , నుటీ ,బేజం లలో వెరైటీలు లభిస్తాయని నగర ప్రజలందరూ ఆదరించాలని ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో రమ్య శ్రీ, సాగర్ , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**నవతెలంగాణ-ఖానాపురం**

ద్విచక్ర వాహనం అదుపతప్పి తీవ్ర గాయాలైన వ్యక్తిని హాస్పిటలకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించినట్లు స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి తెలిపారు. ఎస్సై అందించిన వివరాల ప్రకారం వేపచెట్టు తండకు చెందిన గుగులోతు బిక్షపతి (46) తన సొంత వ్యవసాయ భూమిలోని బావి వద్దకు వెళ్లి మోటర్ ఆఫ్ చేసి తిరిగి ఇంటి ప్రయాణంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి తలకి, కాళ్ళకి బలమైన గాయాలు కావడంతో కుమారుడు నర్సంపేటలోని పావని నర్సింగ్ హోమ్ కి తరలించి ప్రథమ చికిత్స అందించిన పిమ్మట మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని పినాకిల్ ప్రైవేట్ హాస్పటల్లో అడ్మిట్ చేసినట్లు తెలిపారు. అనంతరం తలకు శస్త్ర చికిత్స చేయగా ఆరోగ్యం క్షీణించిందని మెరుగైన వైద్యం కోసం వరంగల్ లోని ఎంజిఎంకు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మరణించినాడని, మతుని భార్య గుగులోతు పార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## 26న మండల సర్వసభ్య సమావేశం

**శాయంపేట :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 26న ఉదయం 10:30 లకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు.

నవతెలంగాణ
6
వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి
మంగళవారం 18 ఏప్రిల్ 2023

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు శుభాకాంక్షలు

**నవతెలంగాణ-పర్వతగిరి**

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ ఉత్తమ అవార్డులు అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మండలం లోని కొంకపాక కు చెందిన చౌట పల్లి సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి మధుసూదన్ రావు సోమవారం మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ గ్రామపంచాయతీలు 13 అవార్డులు పొందాడన్నారు.ఇందుకుగాను పర్వత గిరి మండల ప్రజల తరుపున ఆయన హర్షం వ్యక్తం చేశారు





## ఎంపిడిఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్యదర్శుల నిరసన

**నవతెలంగాణ-పర్వతగిరి**



మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం మండల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్‌కు సమ్మె నోటీసు అందించి తదుపరి పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయం ముందు నల్లబాడ్జీ లు ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపిఓ సుశీల్ కుమార్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంధకారంలో దళిత కాలనీలు

**నవతెలంగాణ-ఐనవోలు**

పెరుమాండ్ల గూడెం గ్రామంలో మూడు రోజులుగా అరకొర కరెంటుతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు. రాత్రి పగలు సంబంధం లేకుండా కరెంట్ కట్ చేస్తున్న వైనం. సంబంధిత విషయమై ఏఈ, డిఈ లను వివరణ కోరగా ప్రత్యేకంగా దళితవాడలో కచ్చితంగా మీటర్లు తీసుకొని కరెంటు వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వం నుండి ఒత్తిడి ఉందని అందుచేతనే దళితవాడలో కరెంట్ కట్ చేసామని, డిడి రూపంలో వెయ్యి రూపాయలు కట్టుకొని 101 యూనిట్ల ఉచిత విద్యుత్తును దళిత కుటుంబాలు వినియోగించుకోవాలన్నారు. డిడి రూపంలో వెయ్యిరూపాయలు కట్టుకున్న వారికి కరెంటు సర ఫరా చేస్తామని, లేనిపక్షంలో కరెంట్ ను కచ్చితంగా కట్ చేస్తామని సంబంధిత అధికారులు అన్నారు. అయితే దీనిపై దళిత కుటుంబాలు మాకు పూట గడవడమే కష్టంగా ఉంది. ఇప్పుడు మమ్మల్ని మీటర్లుకు డీడీలు కట్టమని మీటర్లు బిగించుకోవాలని ఒత్తిడి తెస్తున్నారు. రాత్రిపూట కరెంటు బంద్ చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ వెంటనే స్పందించి ఎలాంటి డీడీలు లేకుండా అధికారులతో మాట్లాడి కరెంటు సరఫరా చేయించవలసిందిగా గ్రామ ప్రజలకు కోరుతున్నారు.

## నేటి శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలి

**నవతెలంగాణ-సుబేదారి**

గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేసే క్రమంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం సబితా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం వడ్డేపల్లి రోడ్డు లోని ఎస్ వి ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఉన్నతాధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మండల పరిషత్ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు హాజరు కావాలన్నారు. గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేసి బాలల రక్షణ సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

**నవతెలంగాణ-శాయంపేట**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమానికి ప్రత్యేక కషి చేస్తున్నారని వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని మజీనా మసీదులోరంజాన్‌మాసాన్ని పురస్కరించుకొని సోమవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్పర్సన్ జ్యోతి పాల్గొన్నారు. ముందుగా ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ప్రభుత్వం అందజేస్తున్న బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సర్పంచ్ కందగట్ల రవి, ఉపసర్పంచ్ సుమన్, తహశీల్దార్ చలమల్ల రాజు, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, ఆర్ఐ శరత్ కుమార్, ముస్లింలు అబ్దుల్లా, అంకుషావలి, సర్వర్, రాజమహమ్మద్,నసిరుద్దీన్‌లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నాగుర్ల

**నవతెలంగాణ-నడికూడ**

భారతదేశంలోనే అతి పెద్ద 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినందుకుగాను, అలాగే తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరును పెట్టినందుకు, యావత్ తెలంగాణ సమాజం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నది... దీనికి సంబంధించిన వాల్ పోస్టర్ను డాక్టర్ బొల్లికొండ వీరేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, మోటె చిరంజీవి, నాయకులు వేణు, శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**నవతెలంగాణ-చెన్నారావుపేట**



నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారిపై మినీ ట్రక్కు,టు వీలర్ వాహనం ఢీకొని యువకుడు మతి చెందిన సంఘటన మంగళవారం స్థానిక ఎస్సై తోట మహేందర్ తెలిపిన కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే నెక్కొండ మండలంం చిన్న నాగారం గ్రామానికి చెందిన పరకాల సంతోష్(25) జల్లి గ్రామానికి చెందిన మృతుడి బంధువుల ఐదవరోజు కార్యక్రమానికి పాల్గొని తన ద్విచక్రవాహనం పై నర్సంపేట వెళ్తుండగా ఖాదర్ పేట మూలమలుపు వద్ద వాహనం అదుపుతప్పి ఢీకొనడంతో తీవ్ర గాయలై అక్కడికక్కడే మతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## మృత దేహానికి పెద్ది నివాళి

**నవతెలంగాణ-ఖానాపురం**



మండల కేంద్రంలోని నాజీ తండా సర్పంచ్ బాదావత్ బాలకిషన్ తల్లి బాధావత్ జంకి సోమవారం ఉదయం అనారోగ్యంతో మతి చెందారు. వారి భౌతిక కాయాన్ని సందర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి, నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నర్సయ్య , రైతు సమన్వయ సమితి కన్వీనర్ వెంకట రెడ్డి, నాయకులు బత్తిని శ్రీనివాస్, పాషా,గ్రామాల సర్పంచులు రమేష్, భూక్యయ పద్మావతి వెంకన్న గూగుల్ పద్మ అశోక్, ఎంపీటీసీలు ఇతర నాయకులు ఉన్నారు.

## వక్ఫ్ స్థలాల పరిశీలన

**నవతెలంగాణ-చెన్నారావుపేట**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్స్ స్థలాల పరిశీలనలో భాగంగా చెన్నారావుపేట మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఉన్న ముస్లింలకు సంబంధించిన ఈద్గా, ఖబరస్తాన్ స్థలాలను సిఐడి ఎస్ఐ షేక్ ఇమామ్,వక్స్ బోర్డు అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ మహబూబ్ పాషాలు సోమవారం పరిశీలించారు. అనంతరం చెన్నారావు పేట మండల కేంద్రంలోని మసీదే మహ్మదీయ మసీద్ లో కమిటీ సభ్యులు, మైనార్టీ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు.వక్స్ బోర్డు స్థలాలను కాపాడుకోడానికి ఈ పరిశీలన ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐడి కానిస్టేబుల్ మహ్మద్ మోయిమ్, జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి. రఫీ, మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి.అయ్యుమ్,మైనార్టీ సంఘం మండల అధ్యక్షుడు రఫిక్, ఖాదర్, నయిమ్, సాహెబ్‌పాషా, శరఫోద్దీన్,బషీర్,యాకుబ్ పాల్గొన్నారు.

## పర్వతాల శివాలయంలో మంత్రి ఎర్రబెల్లి సతీమణి ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-పర్వతగిరి**



మండల కేంద్రం లోని పర్వతాల శివాలయం లో సోమవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి,ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉషా దయాకర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే పెద్ది



**నవతెలంగాణ-ఖానాపురం**

అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను బిఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు గత సంవత్సరం అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని మండల కేంద్రంలోని అశోక్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతుల పట్ల చలనం లేని కేంద్ర ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం అందించుటలో, రైతులను ఆదుకునే పరిస్థితిలో లేదని, రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం కుట్రపూరిత చర్యలు చేస్తుందని అన్నారు. అశోక్ నగర్ క్లస్టర్ పరిధిలో మొత్తంగా 351 మంది రైతులు సుమారు 160 హెక్టార్ల విస్తీర్ణంలో అకాల వర్షాల వల న పంట నష్టం వాటిల్లిందని అందుకుగాను ప్రభుత్వం నుండి 20,19,940 మంజూరైన రూపాయలను రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం, 648 మంది రైతులకు, 229.10 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, నష్టపరిహారంగా 29,50,847 రూపాయలు రైతులకు పరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమములో ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, జిల్లా ఉద్యాన%డ% పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీనివాస రావు, ఎంపిపి. వేములపల్లి ప్రకాష్ రావు, మండల వైస్ ఎం.పి.పి. రామసహాయం ఉమారాని, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు బొప్పుడి పూర్ణ చందర్ రావు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, అశోక్ నగర్ గ్రామ సర్పంచ్ గొర్రె కవితా రవి, ఉప సర్పంచ్ రాములు,ఎం.పి. టి. సి. భట్టు శంకర్, రైతు బంధు సమితి మండల సభ్యులు జినుకల సురేష్, పలు సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటా

నియోజకవర్గంలో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని చెన్నారావుపేట క్లస్టర్, ఉప్పరపల్లి క్లస్టర్లలో గత సంవత్సరం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు విడుదలైన రూ. 56 లక్షల 72 వేల 837 విలువైన ఇన్పుట్ సబ్సిడీ చెక్కులను రైతులకు సోమవారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని ప్రతి గ్రామానికి 50 లక్షల నిధులతో అభివద్ధి పనులను చేపడుతున్నామన్నారు గ్రామాలలో 70శాతం అభివృద్ధి పనులను చేపట్టమన్నారు దేశంలో రాష్ట్రంలో లేనివిధంగా వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. ఆడబిడ్డల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టే ఘనత దక్కిందన్నారు .ఎంపీపీలు, జడ్పిటిసిలు, చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పి కోఆప్షన్ సభ్యులు, వ్యవసాయ ఉద్యానవన శాఖాధికారులు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, క్లస్టర్లు, పార్టీ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐనవోలు ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

**నవతెలంగాణ-ఐనవోలు**



ప్రసిద్ధి ఐనవోలు శ్రీ మల్లికా ర్జున స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి సంప్రదాయ డప్పు కళాకారులు, బోనాలు, కోలటాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్‌గా మజ్జిగ జయపాల్ యాదవ్, ధర్మకర్తల మండలి సభ్యులతో ఆలయ ఈవో నాగేశ్వర్ రావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో చరిత్ర కలిగిన ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. ఆలయ చరిత్రను, పవిత్రతను కాపాడేందుకు పాటుపడాలని తెలిపారు. ఐనవోలు ఆలయాన్ని గొప్ప పర్యాటక, పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే విధంగా నూతన పాలకమండలి కార్యాచరణ ఉండాలని అన్నారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా మజ్జిగ జైపాల్ ను ధర్మకర్తల మండలి ఎన్నుకోవడం జరిగింది. ప్రమాణ స్వీకారం చేసిన దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా మజ్జిగ జైపాల్, మందపురి రాజబాబు, పొన్న వీర స్వామి, బండి సాయిలు, రామిండ్ల స్వప్న, మాడిశెట్టి లక్ష్మణ్, అబర్ల సాయిలు, గోక రాజు, బొల్లేపల్లి వెంకటేశ్వర్లు, పాక ఉపేందర్, మండల సత్తయ్య చెవ్వ రాజు, మండల సమ్మి రెడ్డి, పాతర్లపాటి రవీందర్, ఎక్స్ అఫిషియో మెంబర్, దూపెల్లి శారద (దాత).

ఈ కార్యక్రమంలో డీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలి

**నవతెలంగాణ-హన్మకొండ**

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల గురుకులాల విద్యార్థులకు వేసవికాలం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ చాతల్ల సదానందం డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో గురుకుల విద్యార్థులకు వేసవి కాల ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి డ్రాయింగ్ ,డాన్సింగ్ ,ఆటలు ,పాటలు కంప్యూటర్ శిక్షణ, ఇంగ్లీష్ బోధన లాంటి అనేక అంశాలలో శిక్షణ ఇవ్వడం వలన విద్యార్థుల లోపల ఉన్న కొత్త కొత్త సజనాత్మక శక్తి బయటకు వచ్చి విద్యార్థులు గొప్ప గొప్ప స్థాయిలో ఉన్నారని అన్నారు. కొందరు ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురుకులాల విద్యార్థులకు వేసవి ప్రత్యేక శిక్షణా తరగతులు రద్దు చేయాలని గురుకులాల కార్యదర్శులకు లేఖలు ఇచ్చారని మా దష్టికి వచ్చిందని ఆ విషయాన్ని మా సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎప్పటిలాగే యధావిధిగా పిల్లలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేసి మా పిల్లలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించేలా కషి చేస్తామని ముందుకు వచ్చిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు సింగపురం అరవింద్ ,ప్రధాన కార్యదర్శి కొయ్యడ దేవరాజు ,జిల్లా నాయకులు కొయ్యడ రఘు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

**నవతెలంగాణ-నడికూడ**

మండల కేంద్రానికి చెందిన కొక్కిరాల దేవేందర్ రావు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. అలాగే టీఆరెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడుగా కూడా చేసారు. కొన్ని అనివార్య కారణాల రీత్యా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మళ్ళీ ఇప్పుడు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలు చూసి తిరిగి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆరెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నడికూడ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, బిఆరెస్ నడికూడ మండల అధ్యక్షుడు దూరిశెట్టి చంద్రమౌళి, నడికూడ ఇంచార్జి సుధాటి వెంకన్న, ఎంపీటీసీ అప్పం చేరాలు, బిఆరెస్ గ్రామ అధ్యక్షుడు నారగని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రావుల కిషన్, వార్డ్ మెంబెర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టీజీవోల జనరల్ బాడీ మీటింగ్

**నవతెలంగాణ-సుబేదారి**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హనుమకొండ ,వరంగల్ జిల్లా శాఖల ఉమ్మడి సర్వసభ్య సమావేశం మంగళవారం మధ్యాహ్నం 2-30 గంటలకు హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్ లో జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా కో -ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు తెలిపారు. ఈ సమావేశానికి టీజీవో వ్యవస్థాపక అధ్యక్షులు ,రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ , వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ముఖ్య అతిదు లుగా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ,టీ జీ వో రాష్ట్ర అధ్యక్షురాలు మమత, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితర రాష్ట్ర నాయకులు ,ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పతకాల అమలు, అధికారుల పాత్ర ,గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి హన్మకొండ ,వరంగల్ జిల్లాలకు చెందిన అన్ని శాఖల గెజిటెడ్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## స్థూప ఆవిష్కరణను విజయవంతం చేయాలి

**నవతెలంగాణ-మట్టెవాడ**



బహుజన బంధువు, పీడిత వర్గాల ఆశాజ్యోతి ఎంసిపిఐ(యు)పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ హమ్మద్ గౌస్ స్థూపావిష్కరణ ద్వితీయ వర్ధంతి సభను జయప్రదం చేయండని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఎంసిపిఐయు పార్టీ రాష్ట్ర కార్యాలయం ఓంకార్ భవన్ నుంచి సోమవారం పత్రికలకు ప్రకటనను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ద్వితీయ వర్ధంతి సభ, స్థూపావిష్కరణ ఏప్రిల్ 19వ తేదీన ఉదయం 11 గం లకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో జరుగుతున్నదని అన్నారు.

## బిళ్ళ సుధాకర్ ఆశయ సాధనకొరకు పోరాడుదాం

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రత్నమాల

**నవతెలంగాణ-వరంగల్**




ఖిలా వరంగల్ తూర్పు కోట కు చెందిన బిళ్ళ సుధాకర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న విద్యార్థి యువ జన ప్రజా గాయకుని ఆశయ సాధన కోసం పోరాడాలని సీపీఎం జిల్లా కార్యద్నివర్గ సభ్యులు నలిగంటి రత్నమాల అన్నారు.ఈ కిలా వరంగల్ లో సంతాప సభ కు విచ్చేసిన అంతరం అమే మాట్లాడుతూ 1987 ఏప్రిల్ 16న మాట వేసి బూర్జువా గూండాలు గుడ్డలతో నరికి చంపగా ప్రవహించిన ఆ నెత్తుటి పోరాట స్మృతులను నేటికీ 37 ఏళ్ల దాటిన ప్రజలు ఆయనను మరచిపోలేదన్నారు ఆయన విద్యార్థి దశలో ఆరెల్లి బుచ్చయ్య పాఠశాలలో చదువుతూనే ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో ముందుకు సాగుతూ విద్యా ప్రైవేటీకరణను నిలిపివేయాలని అందరికీ సమాన విద్య కావాలని పోరాడా డని అన్నారు. యువజనులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కార్మికులకు సమాన వేతనాలు కావాలని వ్యవసాయ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని అవిశ్రాంతంగా సమరశీల ఉద్యమాలు నిర్మించాడని ఆయన సమరశీల ఉద్యమాలను ఆదర్శంగా తీసుకొని యువత పోరాటాల్లో కి కదలాలన్నారు ఈ సంతాప సభకు తగరపు వేణు కిలా వరంగల్ ఏరియా కమిటీ సభ్యులు అధ్యక్షత వహించగా బిళ్ళ నిమ్మన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వాలందాసు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోయిన సెల్‌ఫోన్‌ను కనుగొనేందుకు కొత్త అప్లికేషన్

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె.సురేందర్ రెడ్డి

**నవతెలంగాణ-భూపాలపల్లి**



పోయిన సెల్ ఫోన్ ను తెలుసుకొ నేదుంకు, కనుక్కోవడానికి కేంద్ర టెలికాం మంత్రిత్వశాఖ నూతన అప్లికేషన్‌ను తీసుకురావడం జరిగిందని, ఈ అప్లికేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె.సురేందర్ రెడ్డి అన్నారు. పోయిన మొబైల్ ని తిరిగి పొందడానికి సిఈఐ ఆర్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని ఎస్పీ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అన్ని పోలీస్ స్టేషన్లో సిబ్బందికి, అధికారులకు సీఈఐఆర్ అప్లికేషన్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చోరికి గురైనా, లేదా పోయిన ఫోన్లను వెతికి పెట్టడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని, కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ సీఈఐఆర్ అనే అప్లికేషన్ ద్వారా ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి ఫోన్ లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. మొబైల్ ఫోన్ పోతే సంబంధిత పోలీస్ స్టేషన్ లో లేదా మీ సేవ ద్వారా పిర్యాదు చేయాలని ఎస్పి గారు సూచించారు.

### ఎలా పనిచేస్తుంది

టెలికాం మంత్రిత్వ శాఖా అధ్వర్యంలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ప్రవేశపెట్టింది.ఇందుకోసం **www.ceir.gov.in** వెబ్ సైట్ లో లాగిన్ కావాలి. అందులో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్ కనబడుతుంది. దానిపై క్లిక్ చేయాలి, పోయిన ఫోన్ లోని నంబర్లు,ఐఎంఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ-మెయిల్ ఐడి, ఓటిపి కోసం మరో ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడి నెంబర్ వస్తుంది సంబంధిత ఐడి ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సీఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పని చేయకుండా చేస్తుంది. ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి ఆన్ బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేయాలి. ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుంది. ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని, సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్లో సమాచారం నమోదు చేస్తే పోయిన మొబైల్ ఫోన్ త్వరగా దొరకడానికి అవకాశం ఉంటుందని ఎస్పి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వి. శ్రీనివాసులు, భూపాలపల్లి కాటారం డిఎస్పీలు ఏ. రాములు జి. రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మా భూములు మాకు ఇప్పించండి సారు...

**నవతెలంగాణ-ఖానాపురం**

పోడు రైతులు ఎన్నో సంవత్సరాలు కష్టపడి భూమిని సాగు చేసుకుని భూమి ఆధారంగా బతుకుతున్న రైతుల భూములను వారికి కాకుండా చేస్తూ పోడు రైతులపై కుట్రపూరిత చర్యలు చేస్తున్న ప్రజాప్రతినిధులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని రైతులకు వారి భూములను ఇప్పించాలని మండలంలోని పలు రైతులు భూక్య లక్ పతి ఆధ్వర్యంలో ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని నాజీ తండా, వేప చెట్టు తండాకు చెందిన 34 మంది రైతులు ఎన్నో సంవత్సరాలుగా పోడు భూమి సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని, 34 మంది రైతులకు చెందిన సుమారు 132 ఎకరాల భూమి ఉందని తెలిపారు. కాని మండలంలోని కొందరు ప్రజాప్రతినిధులు 34 మంది రైతులను సాగు చేసుకున్న భూమిలో వ్యవసాయం చేసుకోకుండా అడ్డుపడుతున్నారని మరి ఎలా బతకాలని సంబంధిత రైతులు వాపోతున్నారు. 2009 సంవత్సరంలో పోడు సాగు చేసుకున్న 34 మంది రైతులకు హక్కు పత్రాలు అందాయని, కానీ సంబంధిత రైతులకు ఆ భూములపై ఎటువంటి హక్కులు లేవని ప్రజా ప్రతినిధులు బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. తమ భూములు తమకు కావాలని రైతులు కోర్టులో కేసు వేశామని ప్రస్తుతం కేసు నడుస్తుందని వారు తెలిపారు. గతంలో జరిగిన ఆర్ఓఎఫ్ఆర్ సర్వేలో కూడా సంబంధిత రైతులు దరఖాస్తు చేసుకున్నారని, కానీ వారికి ఎటువంటి భూమి అందుబాటులో లేదని తిరిగి ప్రభుత్వానికి అధికారులు నివేదిక పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించి తమ భూములు తమకి ఇప్పించాలని రైతులు వేడుకుంటున్నారు.

## ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం వికటించి వివాహిత మృతి

**నవతెలంగాణ-హనుమకొండ**



హనుమకొండ లోని మాక్స్ కేర్ (ఏకశిల) ఆసుపత్రిలో వైద్యం వికటించి వివాహిత మహిళ మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. మృతురాలు భీమదేవరపల్లి మండలం కొత్తకొండ ముల్కనూర్ బొమ్మశెట్టి రమ(30) కడుపులో సమస్యతో గురువారం రాత్రి మాక్స్‌కేర్ హాస్పిటల్ లో రమను చేర్పించామని కుటుంబ సభ్యులు చెప్తున్నారు. డాక్టర్లు పరీక్ష చేసి శుక్రవారం ఉదయం ఆపరేషన్ చేశారని కానీ ఆపరేషన్ చేసే సమయంలోనే రమ మతి చెందిందని ఆ విషయాన్ని గోప్యంగా ఉంచి ఆరోగ్యశ్రీ డబ్బులు వచ్చిన తరువాత చనిపోయినట్టు ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించారని బంధువులు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య శ్రీ పేషంట్ కావడం తో వైద్యులు నిర్లక్ష్యం చేసారని తెలుస్తోంది.మతురాలికి 12 సంవత్సరాల కూతురు,9 సంవత్సరాల కొడుకు ఉన్నారు.హార్ట్ బిట్ వేగంగా స్పందించడం తో గుండె ఆపరేషన్ చేస్తామని కుటుంబ సభ్యులతో సంతకాలు తీసుకున్నారని ఆదివారం శరీరం నల్లబడిందని ఎలాంటి స్పందన లేదని బంధువులు అడగగా సాయంత్రం 4 గంటలకు చనిపోయినట్లుగా డాక్టర్లు చెప్పారని బంధువులు ఆరోపిస్తున్నారు.

## దళిత కాలనీలలో విద్యుత్ కోతలు.

### ధర్నాకు దిగిన దళిత మహిళలు - ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్

**నవతెలంగాణ-నడికూడ**



మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ అధికారుల అత్యుత్సాహంతో దళిత కాలనీలు చీకటిమయం అవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నడికుడ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన దళిత మహిళలు భారీగా మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వం నుండి దళిత కాలనీలు ఉచిత విద్యుత్ ఉపయోగించుకుంటున్నామని, తెలంగాణ వస్తే దళితులకు న్యాయం జరుగుతుందంటే నమ్మి ఓటేస్తే ఇప్పుడు కెసిఆర్ దళితులను నట్టేట ముంచుతున్నాడన్నారు. దళితకాలనీలో విద్యార్థులు చదువుకునేందుకు కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే మా కష్టాలు చూసి విద్యుత్ అధికారులతో మాట్లాడి మాకున్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. న్యాయం జరగకుంటే రోజు ధర్నాలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దీనిపై విద్యుత్ ఏఈ మాట్లాడుతూ దళిత కాలనీలో 100 యూనిట్ల వరకు ఫ్రీ విద్యుత్ మీటర్లు పెట్టుకోవాలని వారి కుల ధ్రువీకరణ పత్రం ఏఈ కార్యాలయంలో అందజేసి విద్యుత్ మీటర్లు తీసుకోవాలని కోరారు.

## ఎర్ర సూర్యుడు వర్ధంతి సభను జయప్రదం చేయండి

**నవతెలంగాణ-పర్వతగిరి**

బహుజన బంధువు పీడిత వర్గాల ఆశాజ్యోతి ఎంసిపిఐ (యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మహమ్మద్ గౌస్ రెండవ వర్ధంతి సభ రాయపర్తి మండలంలో కొత్తూరు గ్రామంలో ఈనెల 19న ఉదయం 11 గంటలకు జరుగు సభ ను పూర్తి స్థాయిలో జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఎం డి.ఇస్మాయిల్ పిలుపునిచ్చారు. మండలంలోని కొంకపాక శివారులో కెఎస్ఆర్ రైస్ మిల్లు కార్మికులతో కలిసి సోమవారం వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం మల్లేష్, రమేష్, శ్రీకాంత్, ఎల్లన్న, ఉప్పలయ్య, ఈరియా నాయక్, దామోదర్ రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ బండి సాయిలుకు సన్మానం

**నవతెలంగాణ-పర్వతగిరి**

ఐనవోలు దేవస్థానం కమిటీ నూతన డైరెక్టర్ గా ఎన్నికైన మండలం లోని జమాల్ పురం గ్రామానికి చెందిన బండి సాయిలు ను బీ ఆర్ ఎస్ నాయకులు సోమవారం పూలమాల,శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల పంతులు, జిల్లాకోఆప్టెడ్ సభ్యులు మహమ్మద్ సర్వర్, మాజీ ఎనుమాముల మార్కెట్ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్,మండల ఎస్టీసెల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

**నవతెలంగాణ-శాయంపేట**

పద్మశాలి కులస్తులందరూ ఐకమత్యంతో ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని టిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చేనేతసొసైటీలో సోమవారం పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరగగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పదిమంది సభ్యులతో కూడిన మండల అడ హక్ కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్ గా వావీలాల వేణుగోపాల ప్రసాద్, కో-కన్వీనర్‌గా కందగట్ల ప్రకాష్, సభ్యులుగా సామల మధుసూదన్, బిక్షపతి, పల్నాటి జలంధర్, దుంపేటి రమేష్, బాసాని లక్ష్మీనారాయణ, గుర్రం అశోక్, అల్లే రాజీరు, బూర ఈశ్వరయ్య, పైడి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ కందగట్ల రవి, పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ దిడ్డి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆజంజాహి మిల్లు కార్మికుల భవనాన్ని కాపాడండి

**నవతెలంగాణ-కాశిబుగ్గ**


కాశిబుగ్గలోని ఆజంజాహి మిల్లు కార్మికుల కార్యాలయాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేశారు. ఈసందర్బంగా రాజేష్ మాట్లాడుతూ ఆజంజాహి మిల్లు కార్మికులకు సంబంధించిన కార్యాలయాన్ని కొంతమంది అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని దానిని వెంటనే రద్దు చేసి ఆస్థలాన్ని కార్మికులకు చెందేటట్లు చూడాలని కోరారు. లేనియెల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ

**నవతెలంగాణ-నల్లబెల్లి**

మండలంలోని రుద్రగూడెంలో ఉపాధి హామీ కూలీల భద్రత నిమిత్తం వారి ఆరోగ్య రీత్యా షెడ్డునెట్ నీడను ఏర్పాటు చేసి ఉపాధి కూలీలకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లను, మంచి నీటిని సమకూర్చిన గ్రామ సర్పంచ్ మల్లాడి కవిత విజేం దర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గండే శ్రీలత శ్రీనివాస్ గుప్త. అనంతరం రుద్రగూడెం బ స్టాండ్ ప్రాంతంలో బాటసారుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రం ప్రారం భించారు.





## అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి : అబ్దుల్ రహీం

నవతెలంగాణ-ములుగు

అగ్నిమాపక వారోత్సవాల భాగంగా సోమవారం ములుగు కేంద్రంలోని కృష్ణ కాలనీలో మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇండ్లలో అగ్ని ప్రమాదం సంభవిస్తే దాన్ని ఎలా నివారించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశంపై ములుగు అగ్నిమాపక అధికారి ఎండి అబ్దుల్ రహీం వివరించారు. ఈ రోజులలో ప్రతి ఇంటిలో గ్యాస్ వాడుతున్నారనీ అలాంటి గ్యాస్ ప్రమాదం జరిగితే కంగారు పడకుండా బెడ్ షీట్ లేదా తట్టు సంచులను నీళ్లలో ముంచి గ్యాస్ రెగ్యులేటర్ యందు గాలి తగలకుండా చుట్టూ మూసివేయాలన్నారు. అదేవిధంగా అగ్ని ప్రమాదాల అవగాహన సదస్సును ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక లీడింగ్ ఫైర్ మాన్ నగేష్, డ్రైవర్ ఆపరేటర్ శ్రీనివాస్, ఫైర్ మాన్ భార్గవ్, హెూంగార్డు దస్సింగ్, కృష్ణ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## బీఎస్పీ కార్మిక విభాగం సభ్యుల నియామకం

నవతెలంగాణ-మరిపెడ

బీఎస్పీ కార్మిక విభాగం మరిపెడ మండల అధ్యక్షులుగా మండలంలోని గాలివారిగూడెం గ్రామానికి చెందిన ఏడెల్లి అఖిల్‌ను నియమించినట్టు బీఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీఎస్పీని అన్ని మండలాల్లో నిర్మాణం బలోపేతం చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బిఎస్పీ కార్మిక విభాగం పనిచేస్తుందని అన్నారు. బిఎస్పీ కార్మిక విభాగం మరిపెడ మండల అధ్యక్షులు ఏడెల్లి అఖిల్ మాట్లాడుతూ మండలంలో అన్ని రంగాల కార్మికులను కలుపుకొని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన బిఎస్పీ కేవి జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు, మండలంలోని కార్మిక సోదర, సోదరి మణులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## జీవో నెంబర్ 17ను రద్దు చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆసరా పెంచల మంజూరు పరిమితి విధించే జీవో నెంబర్ 17 రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శిసయ్యద్ ఖాజా డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రంలో కర్నాటి మల్లికార్జున అధ్యక్షతన జరిగిన సమావేశంలో సయ్యిద్ ఖాజా మాట్లాడుతూ ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి విధించే జీవో 17ను రద్దు చేయాలని, స్థలం ఉన్న వికలాంగులకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు ఇవ్వాలి అని కోరారు. అలాగే అర్హులైన ప్రతి వికలాంగులకు 10 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, 250 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని,రాజకీయ రిజ్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.40 శాతం వైకల్యం కలిగిన వారికి యూడీఐడీ కార్డులు ఇవ్వాలని, 21 రకాల వైకల్యాలు కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్ ఇచ్చి పని కల్పించాలని అన్నారు.ప్రతి వికలాంగునికి ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముతినేని సీతారామయ్య, బుక్క నాగరాజు, రడం సారయ్య, గుండె వెంకటమల్లు, యాకయ్యా, ముత్తయ్య ఎల్లావుల ఉపేందర్, మహేష్, ఉమేష్‌లు పాల్గొన్నారు.

## కుమారుడిపై ప్రేమతో.. గుడి కట్టించిన తండ్రి

నవతెలంగాణ-పెద్దవంగర



ఆ తండ్రి తన కొడుకును అపురూపంగా పెంచుకున్నాడు. ఒక్కడే కొడుకు కావడంతో అల్లారుముద్దుగా సాదుకున్నారు. రెండేళ్లకే ఆ కొడుకుకు నూరేళ్ళు నిండడంతో తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోయారు. తన కొడుకు జ్ఞాపకాలకు గుర్తుగా అతని ప్రతిరూపాన్ని తమ వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసి గుడి కట్టించాడు ఓ తండ్రి. ఆ విగ్రహాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. వివరాల ఇలా ఉన్నాయి. మండలంలోని శంకర్ తండాకు చెందిన భూక్య బికోజి-నాగమ్మ దంపతుల కుమారుడు సిద్దు రెండేళ్ల క్రితం వేడి నీళ్ల మీద పడి మతి చెందాడు. అతని అకాల మరణం తల్లిదండ్రులు తట్టుకోలేకపోయారు. కొడుకు జ్ఞాపకాలను మరచిపోలేక, రెండవ వర్ధంతి సందర్భంగా తమ వ్యవసాయ క్షేత్రంలో కొడుకు విగ్రహం ఏర్పాటు చేసి గుడి కట్టించారు. తమ కుమారుడు వారి నుండి భౌతికంగా దూరమైనా, ఆ జ్ఞాపకాలకు చిహ్నంగా అతని ప్రతిరూపాన్ని కట్టించి తల్లిదండ్రులు గొప్ప ప్రేమను చాటుకున్నారు.బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సిద్దు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం కళ్లెదుటే కనిపించేలా కొడుకు ప్రతిరూపం ఏర్పాటు చేసిన తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో మోత్య తండా సర్పంచ్ ధరావత్ భీమా, నాయకులు భూక్య దస్రు నాయక్, ఎర్ర వెంకన్న, ఏడవెల్లి నారాయణ రెడ్డి, జాటోత్ సీతారామ్, ఎస్ఎంసీ చైర్మన్ భూక్యా శ్రీను, భూక్య భీమ్లా, ఎర్ర యాదగిరి, నవీన్, దేవా సుధాకర్, సోమన్న, విజయ్ పాల్గొన్నారు.

## బీఎస్ఎస్ పాఠశాలలో 15 కరోనా కేసులు నమోదు

నవతెలంగాణ-గార్ల

గార్ల మండలంలో ఒక్క సారిగా కరోన పాజిటివ్ కేసుల కలకలం చెలరేగింది. మండల కేంద్రంలోని బంజార సేవా సమితి ప్రయివేటు పాఠశాలలో ప్రభుత్వ వైద్య అధికారుల అధ్వర్యంలో సోమవారం 77 మందికి కరోన పరీక్షలు నిర్వహించగా ఒక్క పాఠశాలలోనే 14 మంది విద్యార్థులకు, నలుగురు సిబ్బందికి కరోన పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు, ఒకరికి ఆర్‌టి పిసిఆర్ పరీక్ష నిమిత్తం మహ-బాద్ జిల్లా ఆస్పత్రికి పంపించినట్లు ముల్కనూరు పిహెచ్‌సి వైద్య అధికారి అవినాష్ తెలిపారు. తొలుత కొంత మంది లక్షణాలు ఉన్న విద్యార్థులకు స్థానిక సిహెచ్‌సిలో కరోన పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి పాజిటివ్ రావడంతో ముల్కనూరు పిహెచ్‌సి అధ్వర్యంలో బిఎస్ఎస్ పాఠశాలలో క్యాంప్ ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించగా ఇదే పాఠశాలలో మొత్తం 18 కేసులు నమోదు కావడం గమనార్హం.వెంటనే స్పందించిన సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, తహశీల్దారు ఈ.రాము, వైద్య సిబ్బంది కలిసి బిఎస్ఎస్ పాఠశాలలో శానిటేషన్ చేయించారు.గతంలో కరోన ఉధృతంగా ఉన్న సమయంలో సైతం తొలుత ఇదే పాఠశాలలో కరోన పాజిటివ్ కేసులు నమోదు అయి సంచలనం కలిగించగా తాజాగా ఇదే పాఠశాలలో కరోన పాజిటివ్ కేసులు భారీగా నమోదు కావడం గమనార్హం. ఒక్క సారిగా ఈ పాఠశాలలో ఇన్ని కేసులు నమోదు కావడంతో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న తల్లిదండ్రులు, పరిసర ప్రాంతాలకు చెందిన వారు భయాందోళనలకు గురవుతున్నారు.ఒక్క రోజే మండలంలో అధిక సంఖ్యలో కరోన పాజిటివ్ కేసులు నమోదు కావడంతో ప్రజలు మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించాలని వైద్య అధికారి అవినాష్ కోరారు. కోవిడ్ పరీక్షల క్యాంప్‌లో వైద్య అధికారులు, సిబ్బంది బి.శ్రీహరి,ఇస్మాయిల్ భేగ్,అనిలా,పద్మ,పార్వతీ, ఆశాలు తదితరులు ఉన్నారు.

## బీఎస్పీ పార్టీ అధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గార్ల

మండలంలోని పెద్ద కిష్టాపురం పంచాయతీ చంద్రగిరి గ్రామానికి చెందిన ధారావత్ మోతీలాల్ కొన్ని నెలల క్రితం ఇంటి డాబా పై నుండి ప్రమాదవశాత్తు పడిపోయి వెన్నుముక దెబ్బతిని మంచంపై నుండి లేవలేని పరిస్థితులలో ఉండగా బిఎస్పి పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ సోమవారం పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించారు.ఇద్దరు ఆడపిల్లలు కలిగిన మోతీలాల్ భార్య కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయింది.మోతీలాల్ మంచంపైనే ఉంటూ కూలీ పనులు చేయలేని పరిస్థితులలో ఉన్నారని తన కూతురులు ఇద్దరు చదువు మానేసి తండ్రికి సేవలు చేస్తున్నారన్నారు. ఇంత వరకు బాధితుడిని ఏ ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులుగాని పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన దాఖలాలు లేవని ప్రభుత్వం తక్షణమే ఆసరా ఫించను మంజూరు చేసి బాధితుడికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. మాజీ ఐఎఎస్ అధికారి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌తో మాట్లాడి ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివించటానికి బిఎస్పి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.బాధితుడిని పరామర్శించిన వారిలో జిల్లా కార్యదర్శి లేతాకుల కాంతారావు, మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, నాయకులు లోకేష్, వాసు,గ్రామస్థులు ఉన్నారు.

## మండలంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-వెంకటాపూర్

రానున్న వేసవి దృష్ట్యా మండలంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్ష కు హాజరుకానటువంటి అధికారుల తీరుపై మండిపడ్డారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశానికి డుమ్మా కొడితే, మండలంలో ఇంకా ఏ విధంగా పనిచేస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అన్నారు. హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునే విధంగా జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌కు సూచించారు.

## పోడు భూములకు పట్టాలివ్వాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఐటీడీఏ పరిధిలోని ఏజెన్సీలో ఉన్న గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, మంచినీళ్ల, రోడ్ల సౌకర్యం కల్పించాలని గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళిచర్ల వీరస్వామి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కొమురం భీం విగ్రహం వద్ద కరపత్రాలతో నిరసన వ్యక్తం చేశారు. ములుగు, మమబూబాబాద్, భూపాలపల్లి పరిధిలోని మంగపేట, తాడ్వాయి, గంగారం తదితర మండలాల్లో గిరిజన, గిరిజనేతర పేదలు 20 ఏళ్ల క్రితం పోడు చేసుకొని వ్యవసాయ చేసుకున్నారని, వారికి పట్టాలు లేకపోవడంతో హక్కును కోల్పోవాల్సి వస్తోందన్నారు. అటవీశాఖ పరిధిలో ఉన్న గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. తాగునీటి వసతి ఇవ్వాలని, పట్టాదార్ పాసుపుస్తకాలు, ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పీఓకు సమర్పించారు. కార్యక్రమంలో పూనం సుధాకర్, పాయం వెంకటేశ్వర్లు, మద్దెల వెంకటేశ్వర్లు, మార్క వెంకటయ్య పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కృషి : ఐటిడిఏ పిఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుంచి వినతులు స్వీకరించారు. కన్నాయిగూడెం మండలం కంతనపల్లికి చెందిన గిరిజన రైతులు చింత ముత్తయ్య, కుడుముల అన్నయ్య, దబ్బగట్ల నర్సింగరావు, దబ్బగట్ల బత్కయ్యలు గిరివికాస్ కింద బోరు మంజూరు చేయాలని పీఓను వేడుకున్నారు. ఏటూరునాగారం మండలంలోని అల్లంవారిఘణపురం పరిధిలోని వీరాపురంలో 2016-17లో ఐటీడీఏ ద్వారా బోర్లు, కరెంటు లైన్ ఇచ్చారు గానీ వ్యవసాయానికి మోటార్లు ఇవ్వలేదని, తమకు ఇప్పించాలని స్థానిక సర్పంచ్ పలక చిన్నన్న వేడుకున్నారు. అలాగే ఇదే గ్రామంలో 12 మందికి గ్రౌండ్ వాటర్ ద్వారా వేయించిన బోర్లకు కరెంటు సౌకర్యం లేదని, కరెంటు, మోటార్లు ఇప్పించాలని సర్పంచ్ కోరారు. ఐటీడీఏ పరిధిలోని గురుకులాల్లో యోగా శిక్షణ తరగతులు ఇప్పించేందుకు తమను నియమించాలని యోగా గురువు యర్రంకని రాంబాబు కోరారు. వెంకటాపురం(కె) బర్లగూడెంలో గిరివికాస్ కింద సర్వే చేశారు గానీ ఇప్పటి వరకు బోర్లు నిర్మించలేదని, విద్యుత్ లైన్, మోటార్లు పైపులు ఇవ్వాలని గిరిజన రైతులు కొప్పుల సమ్మక్క, పాయం కృష్ణమూర్తి, సత్తమ్మ, జెజ్జరి సూర్యం విన్నవించారు. మోకాలు చిప్ప ఆపరేషన్ వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం ఇప్పించాలని మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన అజ్మీర రాజు పీఓకు మొరపెట్టుకున్నారు. 19 మంది దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని పీఓ తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, ఎస్ఓ రాజ్‌కుమార్, పీహెచ్ఓ రమణ బీ అగ్రికల్చర్ ఆఫీసర్ భారతి, జీసీసీ డీఎంప్రతాప్‌రెడ్డి, మేనేజర్‌శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఐకేపీ వీవోఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం

నవతెలంగాణ-గార్ల



గత 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో నిరంతరం స్వయం సహాయక సంఘాలకు అందుబాటులో ఉంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక అభివద్ధి కార్యక్రమాలు, సామాజిక ఇతర కార్యక్రమాలలో పాల్గొంటూ పని చేస్తున్న వివోఏలకు పెరిగిన ధరలకు అనుగుణంగా 26వేల రూపాయలు చెల్లించాలని తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శోభ డిమాండ్ చేశారు. వివోఏల సమస్యలు పరిష్కరించాలని వివోఏల సంఘం రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో సోమవారం నిరవధిక దీక్షలను ఐద్వా మండల కార్యదర్శి అలవాల సత్యవతి ప్రారంభించారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల పని మాత్రమే కాకుండ గ్రామపంచాయతీ పరిధిలో ఇతర అధనపు పనులు కూడా నిర్వహిస్తున్నామని, గ్రామాలలో వరి ధాన్యం, మిర్చి కొనుగోలు తదితర పనులు చేస్తున్నామని వేతనాలు పెంచుతామని హమిఇచ్చిన ప్రభుత్వం మాపైస్థాయి అధికారులకు వేతనాలు పెంచుతూ జీవో విడుదల చేసిందని మాకు మాత్రం మొండి చెయ్యి చూపారని ధ్వజమెత్తారు. విధి నిర్వహణలో అనేక మంది వివోఏలు ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఏదో ఒక రోజు ప్రభుత్వం ఆదుకుంటుందని ఇప్పటికి ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమ్మెకు సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, న్యూడెమోక్రసి పార్టీ కార్యదర్శి జి.సక్రు, ఐద్వా నాయకురాలు కె.సుజాత లు సంఘీబావం తెలిపి మాట్లాడారు. ఈ దీక్షలో మండల నాయకులు బోళ్ల ఉమా, వినోద, అనిత, అరుణ, జ్యోతి, లక్ష్మీకల్పన, రమా, సునీత, చంద్రకళ, శారద, సరోజ, మనోహర్, మంగ్యా, సురేష్, సైదులు, వెంకటేష్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుడు అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-మంగపేట

మంగపేట గ్రామపంచాయతీ కార్మికుడు షేక్ యాకూబ్ పాషా (33) ఆదివారం రాత్రి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ సమీపంలో అనుమానస్పదంగా మృతి చెందడం సంచలనంగా మారింది. విషయం తెలుసుకున్న యాకుబ్ పాషా బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలానికి వచ్చిన పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం యాకుబ్ పాషా తల్లి మహిబూబ్ బీ, చెల్లె షబానా(బేబీ), బంధువులు, మండల కేంద్రానికి చెందిన సుమారు రెండు వందల మంది మహిళలు, పురుషులు, యువకులు యాకుబ్ పాషా మతదేహంతో పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లీ, చెల్లి, బంధువులు, ముస్లీం మహిళలు, యువకులు మాట్లాడుతూ ఆదివారం రాత్రి మండల కేంద్రానికి చెందిన ఓ కొబ్బరి బొండాల వ్యాపారి షాపులో యాకుబ్ పాషా విద్యుత్ బల్బులు దొంగతనం చేశాడని చావ బాదాడని ఆ దెబ్బలకే యాకుబ్ పాషా రాత్రి చనిపోయాడని ఆరోపించారు. యాకుబ్ పాషాను వ్యాపారి కొట్టిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయ్యాయని ఆయనను అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. సుమారు రెండు వందల మంది ముస్లీం కుటుంబాలు రెండు గంటల పాటు శవంతో పోలీసు స్టేషన్ ముంధు బైఠాయించి ధర్నా చేశారు. స్థానిక ఎస్సై విధుల్లో లేకపోవడంతో సిబ్బంది ఏటూరునాగారం సీఐ రాజుకు సమాచారం ఇచ్చారు. ఈ విషయమై సీఐ ముస్లీం యువకులు, నాయకులు, మహిళలతో ఫోనులో మాట్లాడి యాకుబ్ పాషా కుటుంబానికి న్యాయం చేస్తామని నిందితుడిని అరెస్టు చేస్తామని నచ్చచెప్పినా వారు నిందితున్ని అరెస్టు చేసేదాకా తాము నిరసన ధర్నాను విరమించేదిలేదని భీష్మించుకున్నారు. పోలీసులు ఎంత నచ్చ చెప్పినా వినని ముస్లీం యువకులు ధర్నాను ఉధృతం చేసే దిశలో పోలీస్ స్టేషన్ నుండి వైఎస్ఆర్ సెంటర్, గంపోనిగూడెం క్రాస్ రోడ్డులకు చేరుకుని యాకుబ్ పాషా మృతదేహంతో ధర్నా నిర్వహించారు. ఏటూరునాగారం సీఐ ఆందోళనకారులతో సంప్రదింపులు చేపట్టారు.

## బీరెల్లి ఊర చెరువు కాలువలను మరమ్మతు చేయాలి

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని బీరెల్లి ఊరు చెరువు రెండు కాలువలు కరాబై వ్యవసాయానికి యోగ్యంగా లేక నిరుపయోగంగా పంట పొలాలు మారాయని బీరెల్లి రైతులు వాపోయారు. ప్రభుత్వం సాగునీటికి ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి అభివద్ధి చేస్తుంటే, ఇక్కడ అధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడిచిందన్నరు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో బీరెల్లి ఊర చెరువు నిర్మానుషంగా మారి పంట పొలాలు నిరూపయోగంగా మారాయని ఆవేదన చెందారు. గతంలో సర్పంచ్ ఈ రెండు కాలువలను నిర్మించగా అవి నాణ్యత లేకపోవడంతో కూలిపోయాయని రైతులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీరెల్లి ఊర చెరువు రెండు కాలువలను మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

### ఇట్టి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లా : సర్పంచ్ చంద్రం

బీరెల్లి ఊర చెరువు కాల్వల మరమ్మతు గురించి, పల్లె నిద్రలో భాగంగా మార్చి 14న మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య బీరెల్లీలో నిద్రకు రాగా ఆయన దృష్టికి ఐబి శాఖ అధికారులకు దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. మంజూరు రాగానే పనులు ప్రారంభించినట్లు స్థానిక సర్పంచ్ జాజ చంద్రం తెలిపారు.

## తీర్మానాలు లేకుండానే అభివృద్ధి పనులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండల ఎంపీపీ బొమ్మిశెట్టి సరితపై అవిశ్వాస తీర్మానం నోటీసుపై సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిపి, అసమ్మతి ఎంపీటీసీలు సమావేశమయ్యారు. ఈ క్రమంలో ఎంపిపి పై అవినీతి ఆరోపణల చేసిన క్రమంలో, పంచాయతీ ఎంపీడీవో రాకపోవడం కారణంగా ఈనెల శుక్రవారం 21నాటికి, వాయిదా పడింది. గత నాలుగు రోజుల క్రితం చిల్పూర్ మండలం అసమ్మతి ఎంపీటీసీలు ఎంపీపీ వ్యవహార తీరుపై కలెక్టర్, ఆర్డీవో కార్యాలయాలకు వెళ్లి ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజు సభ్యులకు తెలియకుండా తీర్మానాలు లేకుండా 21 లక్ష రూపాయల నిధులు పనులు చేసుకుని అవినీతికి పాల్పడిందని ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి అధ్యక్ష పదవి నుండి తొలగించాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీపీ రెండు రోజులక్రితం మీడియా సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, మండల అభివృద్ధి పనులన్నీ సభ్యుల ఆమోదంతోనే జరిగాయని,తనపై అవినీతిఆరోపణలు చేసిన ఎంపీటీ సీలు సోమవారం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి తానుచేసిన అవినీతినిరూపిస్తే తనపదవికి రాజీనామా చేయడానికి సిద్ధం అని ప్రకటించిన సంగతి విధితమే. ఎంపీటీసీలు అవినీతి ఆరోపణ నిరూపిస్తామని చర్చకు తాము కూడా సిద్ధమని ప్రకటించారు. ఇద్దరి మధ్య వచ్చిన పంచాయతీపై సోమవారం ఎంపీపీ, ఎంపీటీసీలు ఎంపీడీవో హాజరైన తరుణంలో ఎంపీడీవో అందుబాటులో లేకపోవడంతో ఇద్దరిమధ్య వచ్చిన పంచాయతీ శుక్రవారానికి వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిత, ఎంపిటిసిలు మారేపల్లి లలితా శ్యాం రెడ్డి, ఎన్నకూస కుమార్, తాళ్ళపల్లి ఉమ, కంకటి రవీందర్, సాదం నర్సింహులు, భూక్యా యాదగిరి, మారబోయిన ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబాలకు భరోసా

నవతెలంగాణ-వెంకటాపురం

పదవ తరగతి విద్యను అభ్యసించిన చనిపోయిన మిత్రుల మూడు కుటుంబాలకు మేము ఉన్నా మంటూ స్నేహితులు భరోసా కల్పించారు.సోమవారం ఒక్కొక్క కుటుంబానికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.75,000 అందజేశారు. పదవ తరగతి చదువుకున్న స్నేహితులు మిత్రులు బెజవాడ ప్రసాద్, వంకా వెంకటేశ్వర్లు, స్నేహితురాలు డెక్క రాజేశ్వరి భర్త నరసింహరావు, అనారోగ్యంతో మరణించగా వీరి కుటుంబాలకు స్నేహితులు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బాలసానివేణు, రామకృష్ణ, సుదర్శన్, నారాయణ, శేఖర్, తోట శ్రీను, రాంబాబు, గంగయ్య, మల్లికార్జున, తుమ్మ రామకృష్ణ పాల్గొన్నారు.

## ఏపీ తరహాలోనే తెలంగాణలో బీసీ కులగణన చేపట్టాలి

నవతెలంగాణ-ములుగు

ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఏపీలో బీసీ కుల గణన చేయాలని ప్రకటించిన నేపథ్యంలో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ కూడా రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ బట్టు మురళీ కృష్ణ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు చెందిన స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఓవర్సీస్ విద్య కోసం ఇతర దేశాలలో విద్యను అభ్యసించడానికి అప్లై చేసిన బీసీ విద్యార్థులు అందరికీ అవకాశం కల్పించాలని సీఎంకి విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి దొడ్డిపల్లి రఘుపతి,జిల్లా నాయకులు మంచర్ల నాగేశ్వరరావు, జిల్లా బీసీ యూత్ నాయకులు తోటకూరి శ్రీకాంత్,జేఏసీ నాయకులు ముంజల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు శ్రీహేమాచల క్షేత్రంలో జరిగే శ్రీలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల(జాతర) పోస్టర్‌ను ఉత్సవ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం, ఆలయ ఈఓ శ్రవణం సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖర శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయశాఖ పరకాల డివిజన్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, న్యాతని సీతారాములు, ఉత్సవ కమిటీ సభ్యులు దొడ్డా సాంబశివరావు, రామగిరి సురేందర్, గాదె శ్రీనివాసాచారి, చెన్నూరి సాంబయ్య, నాగబండి శ్రీనివాస్, ఊసం శ్రీను, ఆదినారాయణ, యర్రంశెట్టి లక్ష్మీనారాయణ, లొటపిట్టల రాజేష్, బట్టా యుగేందర్, తోలెం నర్సింహారావు, నూనె పద్మ, యర్రా సుధారాణి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జాతర వేలం పాటలతో 3.33 లక్షల ఆదాయం : ఈవో సత్యనారాయణ

శ్రీహేమాచల లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే షాపుల వేలం ద్వారా ఆలయానికి 3 లక్షల 33 వేల 2 వందల ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రవణం సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలోకి కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మదాయ శాఖ పరకాల డివిజన్ ఇన్స్ పెక్టర్ అనిల్ కుమార్ పర్యవేక్షణలో వేలం పాటలు నిర్వహించినట్లు తెలిపారు. వేలం పాటలో మల్లూరు గ్రామానికి చెందిన మారబోయిన గోవర్ధన్ బొమ్మలు, ఫ్యాన్సీ సామాన్లు అమ్ముకునే హక్కును 5 వేలకు, మేడిశెట్టి నర్సింహారావు లడ్డు ప్రసాదం, పులిహోర అమ్మకునే హక్కును 3 లక్షల 12 వేలకు, ముత్తయ్య ఫోటోలు తీసుకునే హక్కును 5 వేలకు, బొడిగ శివయ్య హోటల్ కొరకు 5 వేలకు, చెప్పుల స్టాండ్ నిర్వాహణ 6 వేల 2 వందలకు ఓపెన్ వేలం పాడి దక్కించుకున్నట్లు ఈఓ తెలిపారు. ఈ పాటలు ఏప్రిల్ 24 నుండి మే 24 వరకు మాత్రమే వర్తిస్తాయని తెలిపారు. అదే విధంగా కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్మకునే హక్కు, తలనీలాలు పోగు చేసుకునే హక్కు, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే హక్క పాటలకు సరైన పాట రానందున ఈ నెల 24కు వాయిదా వేసినట్లు తెలిపారు.

## పవిత్రమైన పండగ రంజాన్ : ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకోవాలని ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ జరుపుల మమత ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ సోదరులకు ప్రభుత్వ కానుక నూతన దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల ముస్లిం మైనార్టీ సోదరులందరికీ ఇఫ్తార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ మహమ్మద్ బాబర్‌తో పాటు ఏక్బాల్, ఎం.ఆర్.ఐ రాజేందర్, ఏఆర్ఐ సుధాకర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

నాలుగేళ్ల ప్రొఫెషన్ పీరియడ్ పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు బి సారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయితీ జూనియర్ కార్యదర్శులు అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన వ్యక్తం చేశారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

### పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని వెలికట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్‌తో కలిసి పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అన్నదాతలకు మేలు చేయాలని 'ఏ' గ్రేడ్ రకానికి రూ. 2,060, మామూలు రకానికి రూ.2,040 మద్దతు ధర అందచేస్తున్నారని ఈ విషయంలో రైతులెవరూ బయట ధాన్యం అమ్మకాలు చేయకుండా మద్దతు ధర ఎక్కువగా వచ్చే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలని కోరారు.రైతులు వడ్లు ఆరబోసి తాలు లేకుండా 17శాతం తేమ వచ్చేలా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా రైతుల పక్షపాతి అని, రైతులకు 24 గంటల విద్యుత్, పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళు చేసిన 48 గంటల్లో (రెండు రోజుల్లో)నే వారి ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరుగుతుందని, ఈ విషయంలో నిధుల కొరత ఏ మాత్రంలేదని స్పష్టం చేశారు. రైతులకు మంచి చేసే ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఉండగా ఎవరూ దిగులు చెందాల్సిన అవసరం ఏ మాత్రంలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ టీకు నాయక్, బోజ్యా తండా సర్పంచ్ కాలు నాయక్, సీఈఓ మురళి, ఏఈఓ జమున, నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, తక్కెల్లపెల్లి దేవేందర్ రావు, దీకొండ రాంబాబు, కుమార్ రావు, తుకారాం,కుమారస్వామి, భీముడు, సోమయ్య,మల్లేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## మామిడి రైతులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్, ఖమ్మం,సూర్యాపేట జిల్లాలో నుండి మామిడి పంటను అమ్ముకోవడానికి దంతాలపెళ్ళి మండలకేంద్రంలో కి వస్తున్న రైతులకు న్యాయం చేయాలని లిసిపిఐ (ఎంఎల్) ప్రజాపంద ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవిలి అన్నారు. సోమవారం గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ శశాంక ఒక వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రవి మాట్లాడుతూ ఎన్నో వ్యాప్యాయాసాలకోర్చి మామిడి పంటను తీసిన రైతుల అమ్మపోతే అడవిల మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల దగ్గర కొంటున్న వ్యాపారస్తులు జీరో దండ చేస్తూ ప్రభుత్వాన్ని రైతులను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తరుగు అంటూ తర్వాత తన్నుకు 60,70 పేజీలు మచ్చ, బంగు పేరుతో బరువు తీస్తున్నారని అన్నారు. రైతులకు ఇచ్చే డబ్బులు వాయిదా పెడుతూ 10% కమిషన్ తీసుకుంటున్నారని అన్నారు. మార్కెట్ శాఖ దొంగ నిద్ర నటిస్తుందని,అర్టికల్చర్ శాఖ చేతులెత్తేసిందని రైతాంగం గోడును వినే నాధుడే కరువయ్యాడని ఆరోపించారు. అతివష్టి అకాల వర్షాల లతో దెబ్బతిన్న గత సంవత్సరం ఇవ్వలేదని, ఈ సం ముఖ్యమంత్రి హామీ మరిచారని ఆరోపించారు అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన తగు చర్యలు తీసుకొని అక్రమాలకు మోసాలకు తావు లేకుండా మామిడి వంట కొనుగోలు జరకపోతే ఉద్యమాన్ని తీవ్రతను చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లితొర్రూరు డివిజన్ కార్యదర్శి ముందంపల్లి వీరన్న కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్యలి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖను పరిశీలించమని ఆదేశించారు.

## ముస్లిం పేదలకు గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ 18వ వార్డు పరిధిలో ముస్లిం నిరుపేదలకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెటను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రావులి పంపిణీ చేశారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముస్లిం సోదరులను అన్ని విధాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటదని ముస్లిం సోదరులు ఆర్థికంగా ఎదగాలని తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. మీ కుటుంబంలో సీఎం కేసీఆర్ ఒక దేవుడిగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, పార్టీ సీనియర్ నాయకులు కన్నా, జరిపోతుల వెంకన్న, ఎడ్ల రమేష్, వార్డ్ కౌన్సిలర్స్ బుజ్జి వెంకన్న, విజయమ్మ, నిమ్మల శీను, స్థానిక నాయకులు సింగం వెంకన్న, భానోత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరసన

నవతెలంగాణ-గార్ల



గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు కిషన్ నాయక్ కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసనలో భాగంగా మండలానికి చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారం నల్లబ్యాడ్జీలను ధరించి స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడు సంవత్సరాల తరువాత క్రమబద్ధీకరిస్తామని గతంలో సియం కేసీఆర్ చెప్పారని కానీ నాలుగు సంవత్సరాలుగా పంచాయతీలలో నిరంతరం విధులు నిర్వహిస్తున్నప్పటికి రెగ్యులర్ చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులను రెగ్యులర్ చేసి ప్రభుత్వం ఉద్యోగులకు అందిస్తున్న అన్ని సౌకర్యాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బి.సరితా, రమేష్, కుమార్, సురేందర్, కిరణ్, కిషోర్, అనిల్, నరసింహారావు, రాజేందర్, మహేష్, అభిలాష్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి సర్పంచ్ రాజీనామా

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని శౌర్య తండా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వంకు రాజీనామా చేశారు. 2019 పంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా గెలుపొంది నాలుగు సంవత్సరాలు అయినా కూడా ఇంతవరకు స్థానిక ఎమ్మెల్యే స్థానిక ఎంపీ ఎవరు నా యొక్క గ్రామ పంచాయతీకి ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు. కావున టిఆర్ఎస్ పార్టీ, సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ప్రకటించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం తన సొంత ఖర్చులతో నియోజకవర్గంలో తిరిగి ప్రచారం చేశానని అయినా కూడా సర్పంచ్ ఎన్నికల్లో టికెట్ ఇవ్వకుండా మానసికంగా ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురి చేశారని ప్రకటించారు. త్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతానని చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను ఎంతో కష్టపడి గెలిపించామని కష్టపడిన నాయకులు ఈరోజు ఎమ్మెల్యే వెనుక ఎవరు కనబడటం లేదని డబ్బున్న నాయకులకి అధిక ప్రయారిటీ ఇచ్చుకుంటూ పదవులు అమ్ముకుంటున్నారని తనకోసం కష్టపడ్డ కార్యకర్తలను దూరం చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి పని చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో శంకర్ నాయక్‌ను ఖచ్చితంగా ఓడించి తీరుతామని శ్రీనివాస్ అన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని వివిధ గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించినట్లు మహబూబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ తెలిపారు. సోమవారం ముప్పారం మేజరాజు పల్లి మునిగిలవీడు పెద్ద తండా గ్రామాలలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి రూ 5000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ముప్పారం గ్రామంలో సర్పంచ్ చీకటి ప్రవీణ్ తండ్రి జనార్థన్ మేచరాజుపల్లి గ్రామంలో ఆకుల సోమలు పెద్ద తండా గ్రామానికి చెందిన భాష మునిగల వీడు బైసా ఐలయ్య ఇంకా కొంతమంది వేరువేరు గ్రామాలలో చనిపోగా వారి కుటుంబాల సందర్శించి వారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎమ్మెల్యే వెంట ఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యసం రమేష్, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, శ్రీరామగిరి పిఎసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, మునిగలవేడు సర్పంచ్ నల్లని నవీన్ రావు, ఆర్ఎస్ఎస్ గ్రామ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ శ్రీశైలం, ఎంపీటీసీ కదిర జగన్, మాజీ సర్పంచ్ దర్శనం భిక్షపతి, యూత్ మండల నాయకుడు జాంగా వంశీ, సుమన్, ఆలేరు ఉప సర్పంచ్ షరీఫ్, మునిగంటి కుమార్, బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-లింగాలఘనపురం

రోడ్డు నియమావళి నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని రూరల్ సీఐ సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని కుందారం గ్రామంలో రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాలలో అపరిచిత వ్యక్తులు కొత్త వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు

## శ్రీ రేణాక ఎల్లమ్మ కళ్యానికి ఐదు వేల విరాళం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యపురం గ్రామంలో నిర్వహించే శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ బీఆర్ఎస్ యువజన నాయకులు, జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డిని ఆహ్వానించడం జరిగింది. దానికి వారు సహృదయంతో కళ్యాణ మహోత్సవానికి 5000/-(ఐదువేల రూపాయలు) విరాళంగా సోమవారం ఇవ్వడం జరిగింది.

